అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :03 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 05 - సెప్టెంబర్- 2025

## జీఎస్టీ ప్రయోజనం బదిలీ చేయాలని కేంద్రమంత్రి కీలక సూచన



- జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకే అందించాలి
- పారిశ్రామిక వర్గాలకు కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కీలక విజ్ఞప్తి
- ధరలు తగ్గితే డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని వెల్లడి
- ప్రధాని మోదీ దేశానికిచ్చిన 'పండగ కానుక'గా అభివర్ణన
- భారత్‌లో తయారైన ఉత్పత్తులనే ప్రోత్సహించాలని పరిశ్రమలకు సూచన

## 8ఏళ్ల తర్వాత మోదీ సర్కార్ తన తప్పును
# తెలుసుకుంది

జీఎస్‌టీ సంస్కరణలపై స్పందించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే- మాజీ ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం



ఢిల్లి : జీఎస్‌టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబ్‌ల రేట్లను నాలుగు నుంచి రెండుకు తగ్గించటాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం స్వాగతించారు. కానీ, ప్రభుత్వం ఈ తప్పును తెలుసుకోవడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. అధిక పన్ను రేట్ల వల్ల ఎనిమిదేళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కానీ తాజా సంస్కరణలతో వారికి ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు వన్ నేషన్-వన్ ట్యాక్స్‌ను వన్ నేషన్-నైన్ ట్యాక్స్‌గా మోదీ సర్కార్ మార్చిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. జీఎస్?టీ ఎప్పుడూ 'గుడ్? అండ్? సింపుల్? ట్యాక్స్'?లా ఉండాలని చిదంబరం అన్నారు. జీఎస్?టీ హేతుబద్ధీకరణ, రేట్లు తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ నిర్ణయం తీసుకోవడానికి ఎనిమిదేళ్లు పట్టడం చాలా ఆలస్యమే అని పేర్కొన్నారు. ఎనిమిదేళ్ల క్రితం ఈ చట్టం అమలు చేసినపుడు, అది తప్పు, అటువంటి పన్నును విధించకూడదని

## మా బంధం దౌత్యానికి మించినది
# సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

- ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
- చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం
- వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
- యూపీఐ-పేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు



ఢిల్లి : భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి మిగతా..2లో

## తెలంగాణలో మూడురోజులు వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!



రాబోయే 24గంటల్లో తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చియ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణలో పలుచోట్ల రాగల మూడురోజులు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద కేంద్రీకృతమైన అల్పపీడనం పశ్చియ వాయువ్య దిశగా కదులుతూ తూర్పు మధ్య ప్రదేశ్ వరకు వ్యాపించిందని.. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. రాబోయే 24గంటల్లో తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చియ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.

## కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన
# భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

### వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన సీఎం

- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్?ను సందర్శించిన ముఖ్యమంత్రి



అమరావలి : వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద కామారెడ్డిలో వచ్చిందని సీఎం రేవంత్? రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్?మోహన్? ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్? రెడ్డి పర్యటించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు.

కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన - భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

మిగతాది 2లో

## మేం హామీని
# నిలబెట్టుకున్నాం



- భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు.
- ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంప విలయం... 2,217కి చేరిన మృతుల సంఖ్య

- ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ భూకంపం.. 2,200 దాటిన మృతులు
- దాదాపు 4,000 మందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. అడ్డంకిగా మారిన కొండ ప్రాంతాలు
- మళ్లీ మళ్లీ కంపిస్తున్న భూమి.. ప్రజల్లో భయాందోళనలు
- 21 టన్నుల సహాయ సామగ్రితో ఆదుకున్న భారత్
- మట్టి ఇళ్ల కింద చిక్కుకుపోయిన వందలాది కుటుంబాలు



ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. దేశ తూర్పు ప్రాంతాన్ని కుదిపేసిన ఈ ప్రకృతి విపత్తులో మరణించిన వారి సంఖ్య 2,200 దాటింది. మరో 4,000 మంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో మిగతా..2లో

# శ్లాబుల మార్పుతో రైతులకు మేలు

- ఆస్పత్రి ఖర్చులూ తగ్గుతాయ్- హెూటల్ బిల్లులో 7 శాతం రిలీఫ్!
- జీఎస్?టీ స్లాబ్‌ల మార్పుతో భారతీయులకు భారీ ఆదా-
- పర్యాటకానికి ఊతమిచ్చేలా హెూటల్ గదుల రేట్లు డౌన్-
- తగ్గనున్న నిత్యావసరాల రేట్లు, సామాన్యులకు ఇక సేవింగ్స్



ఢిల్లి : అమెరికా సుంకాల బాదుడుతో భారత్ వస్తు,సేవల ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ నష్టాన్ని కవర్ చేసుకునేందుకు దేశంలో వస్తు, సేవల వినియోగాన్ని పెంచాలని కేంద్రంలోని మోదీ సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే బుధవారం (సెప్టెంబరు 3న) జరిగిన 56వ జీఎస్?టీ కౌన్సిల్ సమావేశంలో వస్తు,సేవల పన్ను సంస్కరణలపై మిగతా..2లో

## కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో..



- ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.
- సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు.
- ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్ పేర్కొన్నారు.

## రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స
# యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం



మిగతాది 2లో

అమరావతి : రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాదిలో ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలు అయ్యేలా నిర్ణయించింది. ఈ విధానం ద్వారా రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమాను అందించేలా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించనుంది. 2493 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానం అమలు చేయనున్నారు. మొత్తం 3257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్?మెంట్?ను రూపొందించారు. 2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిములు ఇన్సూరెన్సు కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానానికి ఆమోదం తెలిపారు. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరించనుంది.

## త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ



- నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలు
- శుభవార్త చెప్పిన కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ
- నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడి

అమరావతి : ఏపీకి మరో వందే భారత్ రైలు వస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. త్వరలోనే నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలును ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతోపాటు నరసాపురం-అరుణాచలం ఎక్స్‌ప్రెస్ సేవలను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు హామీ ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## మా బంధం దౌత్యానికి మించినది
## : సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

గురువారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంతో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరనున్నట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్దీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## 8ఏళ్ల తర్వాత మోదీ సర్కార్ తన తప్పును తెలుసుకుంది

జీఎస్?టీ సంస్కరణలపై స్పందించిన కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే- మాజీ ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం

తాము, అప్పటి ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్? సుబ్రమణియన్? సలహా ఇచ్చామని తెలిపారు. 2017లో భారత్?లో ప్రవేశ పెట్టిన జీఎస్?టీ లోపాల గురించి కాంగ్రెస్? చేసిన విజ్ఞప్తిని మోదీ సర్కారు పట్టించుకోలేదని విమర్శించారు.

గుజరాత్ సీఎం ఉన్నప్పుడు వ్యతిరేకించారు : ఖర్గే

జీఎస్?టీని సరళీకరించాలని పదేళ్లుగా తాము డిమాండ్ చేస్తున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ జీఎస్?టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన చెప్పారు. ఇప్పుడు అదే బీజేపీ ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో జీఎస్?టీ వసూలు చేస్తోందని ఖర్గే ఆరోపించారు. సామాన్యుల నుంచి అధికమొత్తంలో పన్నులు వసూలు చేస్తూ దానిని గొప్ప పనిగా చెప్పుకుంటోందన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన 36వస్తువులపై పన్ను విధించిన దేశచరిత్రలో ఇదే మొదటిసారి అని ఖర్గే దుయ్యబట్టారు. దేశంలో జీఎస్?టీ వసూళ్లలో మూడింట రెండొవంతులు మధ్యతరగతి వర్గాల నుంచే వస్తున్నాయని, బిలియనీర్లు కేవలం మూడు శాతం మాత్రమే చెల్లిస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. పాలు, పెరుగు, పిండి, ధాన్యాలు, పెన్సిళ్లు, పుస్తకాలు, ఆసుపత్రి ఖర్చులు- ఇలాంటి రోజువారీ వస్తువులపై మోదీ ప్రభుత్వం జీఎస్?టీ పన్ను విధించిందని తెలిపారు. అందుకే తాము బీజేపీ జీఎస్?టీను 'గబ్బర్?సింగ్? ట్యాక్స్'గా పేరు పెట్టామని తెలిపారు. 2019 -2024 లోక్?సభ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో కాంగ్రెస్? పార్టీ జీఎస్?టీ సంస్కరణలను డిమాండ్? చేసిందని గుర్తుచేసుకున్నారు. 2011లో ఆర్థిక మంత్రి ప్రణబ్? ముఖర్జీ తీసుకువచ్చిన జీఎస్?టీ బిల్లును బీజేపీ వ్యతిరేకించిందని ఆయన ఆరోపించారు. మరోవైపు జీఎస్?టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబ్ రేట్లను నాలుగు నుంచి రెండుకు తగ్గించటాన్ని కాంగ్రెస్ 1.5 జీఎస్టీగా అభివర్ణించింది. నిజమైన 2.0జీఎస్?టీ కోసం ఎదురుచూపులు కొనసాగుతాయని పేర్కొంది. శ్లాబ్ల తగ్గింపు వల్ల రాష్ట్రాలు కోల్పోయే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని 2024-25 ఆర్థిక సంవత్సరాన్ని బేస్‌గా తీసుకొని ఐదేళ్లపాటు పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన
## - భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

వరదలకు దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు ఆర్? అండ్? బీ బ్రిడ్జ్?ను సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్?ను ముఖ్యమంత్రి సందర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. బ్రిడ్జ్? కమ్? బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్? చెక్? డ్యామ్? తరహాలో నిర్మించాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారాని ప్రణాళిక సిద్ధం : వరదలకు మైనర్?, మేజర్? ఇరిగేషన్? ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడికి వచ్చామని భరోసా కల్పించారు. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందిస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని తగు ఆదేశించారు. కామారెడ్డిలోని జీఆర్? కాలనీకి చేరుకున్న సీఎం రేవంత్? రెడ్డి, వరద బాధితులను పరామర్శించి భరోసా ఇచ్చారు.

## జీఎస్టీ ప్రయోజనం బదిలీ చేయాలని కేంద్రమంత్రి కీలక సూచన

ప్రభుత్వం పలు వస్తువులపై ప్రకటించిన జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ పారిశ్రామిక వర్గాలకు పిలుపునిచ్చారు. దీనివల్ల మార్కెట్‌లో వినియోగదారుల నుంచి డిమాండ్ గణనీయంగా పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'భారత్ న్యూట్రావర్స్ ఎక్స్ పో 2025' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా పరిశ్రమలకు అమ్మకాల పరిమాణం పెంచుకునే గొప్ప అవకాశం లభిస్తుందని, ఇది పరిశ్రమలకు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనకరమని అన్నారు. "జీఎస్టీ తగ్గింపు ద్వారా ఆదా అయ్యే ప్రతి రూపాయిని వినియోగదారులకే చేరవేయాలి. కొన్ని కేటగిరీలలో జీఎస్టీ 5 శాతానికి తగ్గడం వల్ల ప్రజలకు గణనీయమైన ఆదా లభిస్తుంది. ధరలు తగ్గితే సహజంగానే కొనుగోళ్లు పెరిగి పరిశ్రమల వృద్ధి వేగవంతమవుతుంది" అని గోయల్ వివరించారు. ఈ జీఎస్టీ తగ్గింపును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన 'పండగ కానుక'గా ఆయన అభివర్ణించారు. ఆగస్టు 15న ప్రధాని చెప్పినట్టుగానే జీఎస్టీలో కీలక మార్పులు వచ్చాయని, ఇంత భారీ స్థాయిలో వస్తువులు, సేవలకు ప్రయోజనం చేకూరుతుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ వర్గాలు ప్రధాని మోదీకి రెండు కీలక హామీలు ఇవ్వాలని గోయల్ కోరారు. మొదటిది, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు అందించడం.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి మధ్య కూడా, ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో దేశ ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్ డాలర్ల నుంచి 30 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు

తన పార్లమెంట్ నియోజకవర్గమైన నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీనివాసవర్మ తెలిపారు. నియోజకవర్గంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రూ.3,200 కోట్ల అంచనా వ్యయంతో 165వ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కొత్త కలెక్టరేట్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలియజేశారు. ఇక విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపైనా ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందంటూ వస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఈ ఆరోపణలను ఆయన బాధ్యతారహితమైనవిగా అభివర్ణించారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, తిరిగి లాభాల బాట పట్టించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులందరి సహకారంతో కర్మాగారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. జీఎస్టీ తగ్గింపు వంటి సాహసోపేత చర్యల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని వివరించారు.

## తెలంగాణలో మూడురోజులు వర్షాలు..

అలాగే, సగటు సముద్రమట్టం వద్ద రుతుపవన ద్రోణి జైసల్మేర్, కోట, నర్మదాపురం, సియోని, చాంద్‌బలీ మీదుగా అల్పపీడన ప్రాంతం కేంద్రం మీదుగా తూర్పు ఆగ్నేయం వైపు వాయువ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. ఉపరితల ఆవర్తనంగుండా ప్రయాణిస్తుందని పేర్కొంది. దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా ద్రోణి ఈశాన్య అరేబియా సముద్రం నుంచి వాయువ్య బంగాళాఖాతం వరకు ప్రయాణిస్తుందని.. మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఉందని వివరించింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని వివరించింది.

# రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స - యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

మొదటి పేజీ తరువాయి



1.43 కోట్ల మంది పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానాన్ని రూపొందించారు. పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు: కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్?పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు: భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హెూంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది. తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు. కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్: జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు. సుగాలి ప్రీతి కేసు ప్రస్తావించిన సీఎం: సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు సీబీఐకి అప్పగించిన విషయాన్ని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. కుటుంబానికి అండగా నిలిచినందుకు రాజకీయంగా తనని టార్గెట్ చేస్తున్నారని పవన్ కల్యాణ్? ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని వెల్లడించారు. యూరియా నిల్వలపైన జరుగుతున్న దుష్ప్రచారం పైనా చర్చించారు. రాష్ట్రంలో ఎరువులు ఇబ్బందులు లేకండా చేసుకున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. సమస్య లేకుండా చేసుకున్నా సరైన సమయంలో వైఎస్సార్సీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో ఇకపై ఇలాంటి దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చ జరిగింది. విమర్శలను సమర్థంగా తిప్పికొడదాం: ఎన్డీఏ భాగస్వామి పక్షాలపై ఎలాంటి విమర్శ వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచరులకు సూచించారు. మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో సందించకపోవటం వల్ల నేతలు నింద పడాల్సి వస్తోందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. శ్రీకాంత్?కు అరుణ పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

# శ్లాబుల మార్పుతో రైతులకు మేలు

మొదటి పేజీ తరువాయి

విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెంబర్? 22 నుంచి మనదేశంలో 5 శాతం, 18 శాతం జీఎస్?టీ శ్లాబులు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ మార్పుతో భారతీయ రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. దేశంలోని సామాన్య ప్రజల ఆస్పత్రి ఖర్చులు తగ్గనున్నాయి. హెూటల్ బిల్లులు 7 శాతం దిగిరానున్నాయి. ఇంతకీ జీఎస్?టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల వస్తుసేవల్లో ఏవి చౌక అవుతాయి ? ఏవి ఖరీదవుతాయి ?తెలుసుకుందాం.

జై కిసాన్ : వ్యవసాయ యంత్రాలపై జీఎస్?టీ డౌన్

మన దేశానికి రైతులే వెన్నెముక. నేటికీ భారత్‌లో ఎక్కువ మంది ప్రజలకు ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. రైతులు వ్యవసాయ అవసరాల కోసం నిత్యం ఎన్నో యంత్రాలు, క్రిమి సంహారకాలు(పెస్టిసైడ్స్), ఎరువులు (ఫెర్టిలైజర్స్) వినియోగిస్తుంటారు. 15 హార్స్‌పవర్ లోపు సామర్థ్యం కలిగిన డీజిల్ ఇంజిన్లు, చేతి పంపులు, బిందు సేద్యం పరికరాలు, స్ప్రింక్లర్ల నాజిల్‌లు, నేలను చదును చేసే యంత్రాలు, ఉద్యానవన యంత్రాలు, పంటకోత యంత్రాలు, నూర్పిడి యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు, ట్రాక్టర్లపై జీఎస్?టీని ప్రస్తుతమున్న 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. సెల్ఫ్ లోడింగ్ వ్యవసాయ ట్రైలర్లు, మనుషుల సాయం అవసరమైన తోపుడు బండ్లకు కూడా ఈ తగ్గింపు వర్తిస్తుంది. అయితే 1800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సెమీ ట్రైలర్‌ల కోసం వినియోగించే రోడ్ ట్రాక్టర్లకు ఈ తగ్గింపు వర్తించదు. జీఎస్?టీ తగ్గినందు వల్ రైతులకు గణనీయంగా డబ్బు ఆదా కానుంది.

ట్రాక్టర్ల భాగాల ధరలు తగ్గుతాయ్

ట్రాక్టర్ వెనుక భాగపు టైర్లు, ట్యూబ్‌లు, ట్రాక్టర్లలో వినియోగించే 250 సీసీ కంటే ఎక్కువ సిలిండర్ సామర్థ్యం కలిగిన డీజిల్ ఇంజిన్లు, ట్రాక్టర్ల హైడ్రాలిక్ పంపులు, వెనుక చక్రాల రిమ్, సెంటర్ హౌసింగ్, ట్రాన్స్‌మిషన్ హౌసింగ్, ఫ్రంట్ యాక్సిల్ సపోర్ట్, బంపర్లు, బ్రేక్ అసెంబ్లీ, గేర్ బాక్స్‌లు, ట్రాన్స్ యాక్సిల్స్, రేడియేటర్ అసెంబ్లీ అండ్ కూలింగ్ సిస్టమ్ భాగాలు, ట్రాక్టర్ల ఇతరత్రా భాగాలు, సహాయక పరికరాలపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఇవన్నీ చౌకగా లభించనున్నాయి.

ఎరువులు, బయో పెస్టిసైడ్లపై జీఎస్?టీ 5 శాతమే

సల్ఫ్యూరిక్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం, అమోనియా వంటి కీలక ఎరువుల ఇన్‌పుట్‌లపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. పలు బయో పెస్టిసైడ్ల ధరలూ తగ్గనున్నాయి. ఎందుకంటే బాసిల్లస్ తురింజియెన్సిస్ రకాలు, ట్రైకోడెర్మా విరైడ్, ట్రైకోడెర్మా హార్జియనమ్, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్, బ్యూవేరియా బాసియానా, హెలికోవర్పా ఆర్మిగెరా ఎన్‌పీవీ, స్పోడోప్టెరా లిటురా ఎన్‌పీవీ, వేప ఆధారిత పురుగుమందులు, సింబోపోగన్ వంటి బయో పెస్టిసైడ్‌లపై జీఎస్?టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతోపాటు 'ఎరువుల నియంత్రణ ఉత్తర్వు -1985' కింద పొందుపర్చిన సూక్ష్మ పోషకాలపైనా జీఎస్?టీని 5 శాతానికి తగ్గించారు.

ఆరోగ్య భరోసా : ఆస్పత్రి ఖర్చులను తగ్గించేలా మార్పులు

దేశంలోని సామాన్య ప్రజల ఆస్పత్రి ఖర్చులను తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన జీఎస్?టీ సంస్కరణలు చేసింది. దీనివల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఆర్థిక ఊరట లభించనుంది. ఇలాంటి వ్యాధుల చికిత్సకు ప్రజలు నిత్యం వినియోగించే మందులు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు, వైద్య పరికరాలపై ప్రస్తుతం 12 శాతం నుంచి 18 శాతం దాకా జీఎస్?టీ ఉంది. వీటిలో కొన్నింటిపై జీఎస్?టీని 5 శాతానికి, మరి కొన్నింటిపై జీఎస్?టీని జీరోకు మోదీ సర్కారు తగ్గించింది. దీనివల్ల ఎంతోమంది వ్యాధిగ్రస్తుల నెలవారీ ఆస్పత్రి ఖర్చులు గణనీయంగా తగ్గనున్నాయి. థర్మామీటర్లపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అత్యవసరాల్లో వినియోగించే మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్లు, రీఏజెంట్లు, గ్లూకోమీటర్, టెస్ట్ స్ట్రిప్‌లు, కరెక్టివ్ గ్లాసులపైనా జీఎస్?టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.

బీమా రయ్ రయ్ : చౌకగా పాలసీలు

ఇప్పటివరకు జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై మనం జీఎస్?టీని చెల్లించాం. ఇకపై వాటిపై జీఎస్?టీని చెల్లించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆ పాలసీలను జీఎస్?టీ నుంచి మోదీ సర్కారు మినహాయించింది. దీనివల్ల రాబోయే రోజుల్లో దేశ ప్రజలు పెద్దసంఖ్యలో జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. ప్రత్యేకించి ఎగువ మధ్యతరగతి వర్గం నుంచి మంచి స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. దీనివల్ల బీమా వ్యాపారం రెక్కలు తొడగనుంది. ప్రత్యేకించి ఆరోగ్య బీమా పాలసీలు పెరిగితే, ప్రభుత్వంపై ప్రజా వైద్యఖర్చుల భారం గణనీయంగా తగ్గనుంది. సరుకుల రవాణాకు సంబంధించిన థర్డ్ పార్టీ బీమా సేవలపై ఇప్పటివరకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)తో 12 శాతం జీఎస్టీని విధించేవారు. ఇకపై ఐటీసీ సహా 5 శాతం జీఎస్?టీ చెల్లిస్తే సరిపోతుంది.

పర్యాటకానికి ఊతం : హెూటల్ గదుల రేట్లు తగ్గుముఖం

జీఎస్?టీ సంస్కరణల ప్రభావంతో హెూటళ్లలోని గదుల బుకింగ్ రేట్లు బాగా తగ్గనున్నాయి. దీనివల్ల మన దేశంలో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించనుంది. ప్రత్యేకించి భారతీయ టూరిస్టులు తక్కువ రేటుకే హెూటల్ గదులను బుక్ చేసుకోగలుగుతారు. ప్రస్తుతం అన్ని రకాల హెూటల్ గదుల బుకింగ్‌పై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)తో 12 శాతం జీఎస్?టీని విధిస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించారు. రూ.7500లోపు రేటు కలిగిన హెూటల్ గదుల బుకింగ్‌కు ఈ మార్పు వర్తిస్తుంది. ఎకానమీ క్లాస్ విమాన టికెట్లపై 5 శాతం జీఎస్?టీనే విధించాలని నిర్ణయించారు.

# కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో.. జగన్‌పై లోకేష్ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఇవాళ (గురువారం) ఏపీ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ క్రమంలో మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు నారా లోకేష్. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని ఉద్ఘాటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని ఈ సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు.

అన్ని శాఖలతో సమన్వయం..

గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను ధీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.

వైసీపీ నేతలది సంకట స్థితి..

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

చారిత్రాత్మక సంస్కరణ..

ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటుంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.

అయ్యన్నపాత్రుడుకి బర్త్ డే విషెస్..

అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసిచారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.

# మేం హామీని నిలబెట్టుకున్నాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల (జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. వీరి రాకతో గ్రామ స్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగి భారీ విరాళం

ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామన్నారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలు గుతామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని, గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7 వేల మందికి శిక్షణ ఇవ్వడం, అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయినట్లు వివరించారు. 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తి చేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు.

### యాదాద్రి ఆలయానికి రిటైర్డ్

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంప విలయం...
## 2,217కి చేరిన మృతుల సంఖ్య



భూకంప తీవ్రత అత్యధికంగా ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, కొండ ప్రాంతాలు కావడంతో సహాయక బృందాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాలిబాన్ ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఈ భూకంపంలో ఇప్పటివరకు 2,217 మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 4,000 మంది గాయపడ్డారని డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హందుల్లా ఫిత్రత్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదైంది.

మట్టి దిబ్బలుగా మారిన గ్రామాలు

భూకంప ధాటికి అనేక గ్రామాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు పేకమేడల్లా కూలిపోవడంతో వందలాది కుటుంబాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. హెలికాప్టర్లు దిగలేని మారుమూల పర్వత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తాలిబాన్ అధికారులు కమాండోలను గాల్లోంచి దించుతున్నారు. ఇదిలా ఉండగా, గురువారం మరోసారి 4.8 తీవ్రతతో భూమి కంపించడం ప్రజలను మరింత భయాందోళనకు గురిచేసింది. యూఎస్ జియోలాజికల్ సర్వే (%ఖు+వా%) ప్రకారం, మంగళవారం కూడా 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భారత్ మానవతా సాయం

ఈ విపత్తుపై స్పందించిన భారత్, ఆఫ్ఘనిస్థాన్‌కు అండగా నిలిచింది. 21 టన్నుల సహాయ సామగ్రితో కూడిన విమానాన్ని కాబూల్‌కు పంపింది. ఇందులో టెంట్లు, దుప్పట్లు, అత్యవసర మందులు, జనరేటర్లు, నీటి ట్యాంకులు ఉన్నాయి. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, అవసరమైన మరింత సహాయం అందిస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. యూరేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ల సమీపంలో ఉండటం, బలహీనమైన నిర్మాణాల కారణంగా ఆఫ్ఘనిస్థాన్‌లో తరచూ భూకంపాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి.

## 6వ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలి

కేసరి ఆంజనేయులు గౌడ్ కొమరం భీమ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

నిర్మల్ కి బయలుదేరిన యోగా క్రీడాకారులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6వ తెలంగాణ రాష్ట్ర సబ్-జూనియర్ జూనియర్ ఛాంపియన్‌షిప్ బాలురు బాలికలు-2025-26 నిర్మల్ జిల్లా కేంద్రం దివ్య గార్డెన్ లో తేదీ: 5 నుండి 7 సెప్టెంబర్-2025 వరకు జరుగు రాసస్థాయి పోటీల లో కుమురం భీమ్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నిర్మల్ కు బయలుదేరిన విద్యార్థిని విద్యార్థులు యోగ క్రీడా విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని కొమరం భీమ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు టీం మేనేజర్ కుమ్మరి మల్లేష్ అన్నారు

## నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధ్యాయుడు సస్పెండ్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం సుకుద్పల్లి ఆశ్రమ పాఠశాలలో ఎస్జటిగా పనిచేస్తున్న జె విలాస్ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆర్ రమాదేవి బుధవారం తెలిపారు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ప్రభుత్వ నియమావళి ప్రకారం సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు క్రమశిక్షణాత్మక చర్యలు కొనసాగుతాయని తెలిపారు

## కనీస వేతన చట్టం అమలు చేయాలి

ఆర్పీలకు పని ఒత్తిడి తగ్గించాలి..

సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఆర్పి లకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు ఆధ్వర్యంలో నెలసరి వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు వినతి పత్రం అందజేశారు కనీస వేతన చట్టం అమలు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన ఆర్పీలకు కనీస వేతనాలు అమలు అమలు పరచడం లేదని పేర్కొన్నారు ప్రస్తుతం ఇస్తున్న 6వేల తో కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు అలాగే గత ఆరు నెలలుగా ఆర్పీల వేతనాలు పెండింగ్లో ఉన్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు తక్షణమే పెండింగ్ వేతనాలు అమలు చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇస్తూ కనీస వేతన చట్టం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఆర్పి లకు అందరికీ అమలు చేయాలి ఆర్పీలను బిఎల్వోలుగా అదనపు భారం పెట్టారని పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్పిలు వేణుగోపాల్ పల్లవి స్వప్న అంజన శ్రావణి రేణుక చంద్రకళ రమాదేవి మహేశ్వరి మాధవి తో పాటు పలువురు పాల్గొన్నారు

## గ్రామంలో సపాయి సిబ్బందులు పరిశుభ్రత అనేది లేకుండా పోయింది





**అక్షర విజేత యాదాద్రి :** తాళ్లగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి సపాయి గ్రామపంచాయతీ సిబ్బంది గా పని చేస్తున్న గుర్రం స్వామి తన వ్యక్తిగత మనుషులతో ఉంటూ గ్రామ ప్రజల పరిశుభ్రతను పట్టించుకోకుండా వ్యక్తిగత ప్రజలతో మామేకమై వారు చెప్పినట్టే వింటూ మొన్న జరిగిన బోనాల పండుగ సందర్భంగా దారి వెంట ఉన్న చెట్లను నరికి ఎక్కడికి అక్కడే వదిలేశారు దారి వేంట నడవాలంటే గ్రామ ప్రజలు పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అదేవిధంగా వారం రోజుల నుండి వినాయకుల పూజలు నిర్వహిస్తున్న భక్తులు యువకులు గ్రామ ప్రజలు మండపాల దగ్గర అన్నదాన ప్రసాద వితరణ చేస్తున్నారు మరుసటి రోజు మండపాల ముందు చుట్టుపక్కల ఎక్కడున్నా చెత్త అక్కడే ఉండిపోవడం జరుగుతుంది తక్షణమే సఫాయి మీద చర్యలు తీసుకోవాలని గురువారం రోజున యువకులు గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి వినతి పత్రం అందజేశారు

## ఆర్యవైశ్య సంఘం గణేష్ మండపం వద్ద మహా అన్న ప్రసాదవితరణ



**అక్షరవిజేత,గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి గ్రామంలో సుభాష్ రోడ్ లో గల ఆర్యవైశ్య సంఘంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు నవరాత్రుల్లో చివరి రోజు భాగంగా తొమ్మిది రోజులు వేద బ్రాహ్మణులచే ఘనంగా గణపయ్యకు పూజలు చేసి తొమ్మిది రోజులు తొమ్మిది ప్రసాదాలు నైవేద్యంగా నివేదించారు తొమ్మిది రోజులు రాత్రి గణపయ్యకు ఘనంగా పూజలు చేసి అందరికీ అల్పాహారాన్ని ప్రసాదంగా గాంధారి ఎస్సై ఆంజనేయులు కుటుంబ పరివారంగా గణపయ్యకు ఘనంగా పూజలు చేశారు ఆర్యవైశ్య సంఘం వారు ఎస్సై ఆంజనేయులుకు కుటుంబానికి సంఘం తరఫున శాలువాతో సన్మానించారు ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ గాంధారిలో ఆర్యవైశ్య సంఘం వారు ప్రతి సంవత్సరం చాలా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం నేను కూడా ఇక్కడ సతీసమేతంగా మీ సంఘంలోనే పూజలు నేను నిర్వహిస్తున్నానన్నారు అలాగే అన్నదాన కార్యక్రమంలో కూడా ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు బెజగం సంతోష్ బొంపల్లి రాజులు తాటి మధుసూదన్ తాటి విశ్వేశ్వర్ కొక్కొండ మహేష్ పత్తి శ్రీధర్ తోట ప్రశాంత్ కుమార్ పత్తి లక్ష్మీకాంత్ తాటి దినేష్ కుమార్ ప్రవీణ్ బాలరాజు ఆంజనేయులు తాటి లింగమూర్తి సోమశేఖర్ కొత్త రవి నాగరాజు ఇతరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి









అధికారులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం

వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన వంతెనల పరిశీలన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి %-% భీంగల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. అదేవిధంగా సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడి వల్ల దాదాపు కిలోమీటరు వరకు పెద్ద ఎత్తున దెబ్బతిన్న బీ.టీ రోడ్డును, కూలిన హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన కరెంటు తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి కొట్టుకుపోయి, బ్రిడ్జి కూలిపోవడంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి పూజలు నిర్వహించిన కలెక్టర్, సీ.పీ









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించి, అన్నదానం నిర్వహించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. గురువారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి, సీ.పీ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పుల కష్టాలు తీరేదెప్పుడో







జిల్లాలో యూరియా కోసం అవస్థలు.

నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు.

ప్రతి మండలాలలో యూరియా కోసం చెప్పులను క్యూ లైన్ లో

ఆందోళన బాట పడుతున్న రైతులు

జిల్లా ప్రతి మండలాల్లో వెల్లువెత్తుతున్న నిరసనలు

సరిపడా నిల్వలు ఉన్నాయంటున్న అధికారులు.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో యూరియా కష్టాలు తీరేది ఎప్పుడో. జిల్లాలో మాత్రం రాజకీయ నాయకులు అధికారులు యూరియా సరిపడా నిల్వ ఉందని అంటున్న అధికారులు రాజకీయ నాయకులు.ప్రతి మండలాల్లో యూరియా కోసం నిరసనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. వానాకాలం సీజన్‌లో వరిసాగుకు సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో సాగుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంటే రైతులు నిరసనలబాట ఎందుకు పడుతున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. వ్యవసాయశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతో యూరియా ఇబ్బందులు వచ్చాయని రైతులంటున్నారు మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉండకపోవడంతో రైతులు నిరసనలు క్యూ లైన్ లో చెప్పులు పెట్టి నిరసనలు తెలియజేస్తున్నారు ఇదిలా ఉంటే వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ సాగు ప్రణాళిక రూపొందించినప్పటికీ యూరియా కొరతతో ఆందోళనలు సాగుతుండటం గమనార్హం.2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో లక్షల వరి, ఇతర పంటలు సాగు చేస్తున్నారు వానాకాలం సీజన్‌కు యూరియా విడతల వారీగా జిల్లాకు యూరియా సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. సకాలంలో సరఫరా కాకపోవడంతోనే... జిల్లాలోని వానాకాలం సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ సకాలంలో అందకపోవడంతోనే రైతులు ఆందోళనబాట పడుతున్నట్లు తెలుస్తోంది. స్టాకు వచ్చినప్పుడల్లా ఒకటి, రెండు బస్తాల చొప్పున అందిస్తుండటంతో ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. క్యూ లైన్లలో నిలబడే ఓపికలేక తమకు బదులు చెప్పులను ఉంచుతున్నారు. అలా తమ వంతు వచ్చే వరకు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఓపిక నశించి రోడ్లపైకి చేరి ఆందోళనలకు దిగుతున్నారు. వానాకాలం సాగుకు అవసరమైన యూరియా మొత్తం ఒక్కసారే సరఫరా చేస్తే పలుమార్లు సెంటర్లకు వెళ్లి గంటల తరబడి నిరీక్షించే అవసరం వచ్చేది కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. యూరియా విడుతల వారీగా సరఫరా అవుతుండటంతో తమ సాగుకు సరిపడా ఇస్తారో...లేదోనన్న సందేహంతో కొందరు రైతులు అవసరం ఉన్న దానికంటే అధికంగా ఒకేసారి తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో కొరత ఏర్పడుతున్నట్లు భావిస్తున్నారు. వానాకాలం సాగు పూర్తయ్యే సరికి యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుతామని, రైతులు ఓపికతో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఎస్ ఏ వై ఫ్ స్కూల్ ఏరియా యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు, గ్రామ పాఠశాల యువజన నాయకులు కలిసి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తొమ్మిదవ రోజు గణనాధునికి ప్రతేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు ప్రతేకంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల మరియు మేరీమెమోరియల్ పాఠశాల పిల్లలను పిలిపించి వారికి అన్న ప్రసాదం చేపించి గణనాదుడి ఆశిష్యులు పిల్లలకు పెద్దలకు అందరికి ఉండాలని కోరుకుంటూ గుడేబాల్లూరు గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది అని ఆరువందల విద్యార్థుల పాల్గొనడం సంతోషం గా ఉంది అని కమిటీ సభ్యులు పంతికి చిన్నయ్య తెలిపారు ఈ కార్యక్రమం లో కొంకలు వెంకటేష్ ఈడిగి భీమన్న గౌడు కొంకల్ ఆంజనేయులు కసంగారి గురు శాంతప్ప గిర్నీ రవి కె రవీంద్ర బి పారశురాం సి నరసింహ ఎం తిమ్మప్ప కె అనిల్ ఏం రవి సురేష్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల హామీలు నెరవేర్చాలి..

5.న రేషన్ దుకాణాలు బంద్.

తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు.

బచ్చు రాము వనపర్తి రేషన్ డీలర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల బంద్‌కు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని వనపర్తి డీలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బచ్చా రాము మాట్లాడుతూ ఐదు నెలలుగా కమీషన్లు రానందుకు అలాగే కాంగ్రెస్ తమకు నెలకు రూ.5వేల కనీస గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పంపిణీ చేసిన కేంద్ర ప్రభుత్వ బియ్యం కమీషన్ బకాయిలతో పాటు పదేళ్లుగా పేరుకుపోయిన పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి చార్జీలనూ ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు..

# నగరంలో వాడవాడలా గణనాథుడికి ఘనమైన పూజలు






## పూజ అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గణపతి నవరాత్రుల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాల ఐక్యతే దేశ సమైక్యతకు మూలం అన్నారు. అందులో భాగంగానే ఇందూర్ జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ ల స్ఫూర్తితో సనాతన హిందూ ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజాన్ని ఒకటి చేయడానికి యువతి, యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. హిందు దేవాలయాలపై హిందూవుల పై జరుగుతున్నా దాడులను హిందువులంతా సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, సతీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు వరదల నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఆదుకుంటాం





## కామారెడ్డి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారీ వర్షాలకు వరదల నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఆదుకుంటామని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల మృతి చెందిన వారికి ఐదు లక్షలు, ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణానికి సహాయం చేస్తూ అందరిని ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధితులకు భరోసా నిచ్చారు. కామారెడ్డి ముంపు ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్ తోపాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు ప్రత్యేకంగా పర్యటించారు. కామారెడ్డి పట్టణంలోని జిఆర్ కాలనీలో పర్యటించి ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తామనీ తెలిపారు జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారుల ద్వారా తెలుసుకొని వారిని ఆదుకొని, వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు, బ్రిడ్జుల నిర్మాణానికి తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశిస్తామన్నారు. అలాగే వరదల వల్ల మృతి చెందిన వారికి ఐదు లక్షలు, ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణానికి సహాయం చేస్తూ అందరిని ఆదుకుంటామని సిఎం బాధితులకు భరోసా నిచ్చారు.

# మండలమైంది కానీ.. మౌలిక వసతుల మరిచారు

## చిన్నంబావిలో కనీస సౌకర్యాల కల్పనకై ప్రభుత్వం దృష్టి సారించాలి.

## బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్.




**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండలం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్నా కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని ఇకనైనా మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత మండలాన్ని ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం చిన్నంబావి మండల కేంద్రంలో పర్యటించిన ఆయన అద్దె భవనంలో నడుస్తున్న తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో మండల సమస్యలపై మాట్లాడిన అనంతరం సంత జరిగే ప్రాంతాన్ని, అక్కడి వసతులను పరిశీలించి వ్యాపారులు, ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కనీసం పంచాయతీ కూడా కాని చిన్నంబావిని మండలం చేశారు కానీమౌలిక వసతులను కల్పించడం మాత్రం మర్చిపోయారన్నారు. మండల కార్యాలయాలు అన్నీ ఇప్పుడు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, ఇంటిగ్రేటెడ్ మండల అధికారుల భవనాన్ని వెంటనే నిర్మించాలని కోరారు.ఇక్కడ వేసవి వస్తే నల్ల మట్టి అక్రమ దందా చేయడమే గాక రైతులను అడ్డుపెట్టుకొని అక్రమ దందాను అరికట్టాలని మైనింగ్, పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని వారు కోరారు. ఇక్కడ మూడేళ్ల కిందట సంత ఏర్పాటు చేశారని, మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు సంతకు వస్తుంటారు కానీ ఇక్కడ తాగునీరు మరియు టాయిలెట్స్ లేకపోవడంతో వ్యాపారులతో పాటు ఇక్కడికి వచ్చే ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ అంధుల, మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం






## ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

## హాజరైన డిఇఓ గురువులకు సన్మానం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి అంధుల, మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రత్యేకమైనదని ఉపాధ్యాయులు పాఠాలు బోధించడమే కాకుండా వారిలో మంచి లక్షణాలైన, సేవా తత్పరత, సానుభూతి, సహనం ఉన్నవారే మంచి ఉపాధ్యాయుడుగా ఎదుగుతారని ఆయన అన్నారు. నార్మల్ పాఠశాలలో ప్రాథమిక దశలో విద్యార్థులకు బోధించడం చాలా కఠినతరమైనదని, అందులోనూ దివ్యాంగులకు విద్యను బోధించడం చాలా క్లిష్టమైన విషయమని అందులకు విద్యాబోధన ద్వారా వారికి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయడం జరుగుతుందని మానసిక వికలాంగులకు బోధించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన చెప్పారు. స్నేహ సొసైటీ దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ దేవుడు అందరిని తాను చూసుకోలేక అమ్మను సృష్టించాడని ప్రతి ఇంటిలో అమ్మ దేవతలాగా సేవలందిస్తుందని, మహిళా సంక్షేమ ద్వారా అర్లీ చైల్డ్హుడ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ ప్రారంభించి చిన్న వయసులోనే పిల్లలకు శిక్షణను ఇవ్వడమే కాకుండా మంచి అలవాట్లు నేర్పించడం, అదేవిధంగా వారిలో క్రమశిక్షణ అలవర్చటం చేస్తున్నామని విద్య అనేది విలువలతో కూడినదిగా ఉండాలని ఆమె అన్నారు. స్నేహ సొసైటీ ద్వారా మానసిక దివ్యాంగులు జాతీయస్థాయిలో యోగా ద్వారా పేరు తెచ్చుకున్నారని స్వాతంత్ర దినోత్సవం రోజు మానసిక వికలాంగులు పెరేడ్ గ్రౌండ్లో నృత్యం ద్వారా వారి ప్రతిభను చూపించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీలో




పనిచేసే ఏ జ్యోతి ప్రిన్సిపాల్, డి. సునీత టీచర్ అంధుల ప్రత్యేక పాఠశాల, పి రాజేశ్వరి ప్రిన్సిపాల్, ఎన్ విమల టీచర్, సౌందర్య డాన్స్ టీచర్, మానసికంగా వికలాంగుల పాఠశాల నుండి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లుగా పనిచేస్తున్న ఓంకార్ లక్ష్మి, ఏ.స్వాతి, సందీపలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లుగా పనిచేసిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్ద వాగు వద్ద గణేష్ నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గురువారం రోజు ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్ద వాగు వద్ద గణేష్ నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ నిమర్జనం ఉత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ప్రశాంతంగా భద్రతా చర్యలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు జిల్లాలోని వివిధ నిమర్జన ఘాట్‌ల వద్ద ట్రాఫిక్ మరియు ఇతర డ్యూటీల కోసం మొత్తం 600 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తు కోసం నియమించినట్లు చెప్పారు నిమర్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు బోట్స్ రోప్స్ డీడీఆర్ఎఫ్ బృందం ఈతగాళ్లు అందుబాటులో ఉంచనునట్లు వివరించారు నిమర్జనం శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ పరంగా కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు నిమర్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని మద్యం సేవించి సంస్కృతి సాంప్రదాయాలు నాశనం చేసుకోవద్దని అన్నారు గణేష్ మండప నిర్వాహకులు భక్తులు విద్యుత్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు నిమర్జనం శోభాయాత్రలో గాన నిమర్జన ప్రంతాల్లో గాని ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ ఎస్సై ఉదయ్ కిరణ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పాపన్నపేట మండల విద్యాధికారి ఎంఈవో ప్రతాప్ రెడ్డి అన్నారు. పాపన్నపేట గ్రామానికి చెందిన నవయువ సేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్విజ్, వ్యాస రచన, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఎంఈఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండలి పూజా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాక్షించారు.సంఘం సభ్యులను అభినందించారు.పాపన్నపేట, కుర్తివాడ కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు విశ్వనాథం, అంజాగౌడ్, నాగరాజు, మోహన్ రావు, అనిల్, నవయువ సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

## పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని గణేష్ నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిమజ్జనోత్సవ శోభాయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని, సీసీ కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలలతో పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు, పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలని తెలిపారు. ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని,డి. జేలు పూర్తిగా నిషేదం, ఎటువంటి రూమర్స్ (పుకార్ల)ను నమ్మరాదని తెలిపారు. ఊరేగింపులో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలగించరాదని, గొడవలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు 100కు సమాచారం, పోలీస్ కంట్రోల్ రూం 87126-59700 కు అందించాలని సూచించారు. ప్రజలు ప్రశాంతంగాగణేష్ నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని సిపి తెలిపారు.

# భారతీయ జనతా పార్టీలో టికెట్లు నిర్ణయించేది కోర్ కమిటీనే

**అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత కొన్నేళ్లుగా నిజామాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ చాలా బలంగా తయారైంది. స్థానిక ఎన్నికలు ఈనెల చివరి నాటికి జరిగే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టే భారతీయ జనతా పార్టీలో టికెట్ల కోసం భారీగా డిమాండ్ ఏర్పడింది. కాగా కొంతమంది జడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్లు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు ఎవరికి వారే తమ నియోజకవర్గ నాయకుల దగ్గర టికెట్ ఇప్పించాలని కోరుతున్నారట. దానికి తగ్గట్టే కొంతమంది నాయకులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న తమ తమ అనుచరులకు టికెట్లు ఇప్పిస్తామని హామీ ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తీరా ఈ వ్యవహారం అంతా పార్టీ పెద్దల చెవిలో పడింది. క్రమశిక్షణకు మారుపేరైన భారతీయ జనతా పార్టీలో టికెట్ల ఎంపిక ప్రక్రియ ఏ ఒక్క నాయకుడికీ లేదని వారు స్పష్టంగా చెప్పేశారట. వ్యక్తిగతంగా ఎవరికి కూడా టికెట్లు ఇచ్చే అధికారం భారతీయ జనతా పార్టీలో లేదని, జిల్లా కోర్ కమిటీ ఆశావాహల జాబితా తయారు చేస్తుందని, దానికి అనుగుణంగానే రాష్ట్ర అధ్యక్షుని నిర్ణయం మేరకే టికెట్లు దక్కుతాయని జిల్లాకు చెందిన భాజపా ముఖ్య నేత తెలియజేశారు. దీంతో ఈ టికెట్ నీకే అని అభయమిచ్చిన కొన్ని నియోజకవర్గాల నేతల పరిస్థితి అగమ్యగోచరమైంది.

# చందూర్ మండలంలో ఘనంగా టీచర్ డే దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** చందూర్ మండలంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి ని పాఠశాలలో ముందుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ స్వప్న, ప్రియాంక లు మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, తరువాత ఆచార్య దేవోభవ అని అంటారని, అంటే తల్లి, తండ్రి తరువాత గురువు అని గురువులను గౌరవించడం గొప్ప అవకాశం అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అకాడమిక్ ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయశ్రీ, నిషిత ,సులక్షణ, సంధ్య, జయశ్రీ, లలిత, దివ్యజ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం





**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలో నవోదయ స్కూల్ ఎదురుగా గల ఎస్సారెస్పీ కాలువ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతాన్నీ గురువారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడతు, నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ,ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలనీ,విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు ఒకరికొకరు సమన్వయం తో పనీ చెస్తు వినాయక నిమజ్జనంలు ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని విగ్రహ నిమజ్జనం చేసే క్రేన్ ఆపరేటర్ శిక్షణ తీసుకొని ఉండాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు అన్నారురూ. ఈకార్యక్రమంలో కరీంనగర్ కమిషనర్ వెంట చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, ఇతర శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వినాయక నిమర్జనం శోభయాత్ర భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలి జనసేన పార్టీ నాయకులు ఎస్టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గం గణేష్ నిమజ్జనం శోభయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలని జనసేన పార్టీ నాయకులు ఎస్టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్ నియోజకవర్గ ప్రజలకు కోరారు వినాయక మండప నిర్వాహకులు నిమజ్జనం పూర్తయిన తర్వాతనే కంకణ విసర్జన అయ్యేంతవరకు చెడు వ్యసనాలకు వెళ్లకుండా ఉండాలని ప్రజలంతా ఐకమత్యంగా శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని అన్నారు జనసేన పార్టీ నాయకులు కోర్ర చందు నాయక్ నియోజకవర్గ ప్రజలకు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ప్రజలంతా మన ధర్మాన్ని మన సంస్కృతిని కాపాడతారని మా సూచనలు మరియు పోలీస్ వారి సూచనలను పాటిస్తారని సూచించారు ఆజాగ్రత్త కార్యక్రమాలను పాల్పడితే వెంటనే 100 డయల్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి విద్యార్థుల ప్రాణాలతోశ్రీ చైతన్య చెలగాటం ...!

ఏదైనా జరగరాని అగ్ని ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులు.

పాఠశాలను పరిశీలించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

ఎం.ఈ.ఓ హీర్యానాయక్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీ చైతన్య పాఠశాల చిన్నారి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఇలాంటి ఫైర్ ఎన్.ఓ.సి లేకుండానే పెట్రోల్ బంక్ కు ఆనుకొని గత కొన్ని సంవత్సరాలుగా ధనార్జనే ధ్యేయంగా పాఠశాలను నడుపుతూ అధికారులకు ముడుపులు చెల్లిస్తూ దొంగ పర్మిషన్లు తెచ్చుకొని యదేచ్చాగా పాఠశాలతో వ్యాపారం చేస్తున్నారని, అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యతలు అని స్థానిక ప్రజలు పాఠశాలను అక్కడి నుంచి తరలించాలి. లేదా పాఠశాల పర్మిషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎంఈఓ హీర్య నాయక్ ను వివరణ కోరగా ఆయనను మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాలకు గతంలో మా శాఖ నుండి పొరపాటున గతంలో అనుమతులు ఇచ్చాము. ఈ విషయం నా దృష్టికి మీ ద్వారా వచ్చింది. నేను సంబంధిత విద్యాసంస్థ నుండి భవన అనుమతులను కోరాను. సోమవారం శ్రీ చైతన్య పాఠశాల వివరాలు పరిశీలించిన తర్వాత చట్టపరంగా చర్యలకు ఆదేశిస్తానని తెలిపారు.

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే గురువారం జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ను ఆకస్మికంగా సందర్శించారు అక్కడ విద్యార్థులతో కలిసి గణితం పాఠాలు చెప్పి, వారి జ్ఞానాన్ని పరీక్షించారు విద్యార్థుల సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు

# నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ







అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఎంపికైన గ్రామపాలన అధికారుల నుండి ఆప్షన్ ఫారం స్వీకరణ.

పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం :** నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు. 3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి/రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 81వేలకు వినాయక లడ్డును కైవసం చేసుకున్న మాజీ కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి









**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లి 3వ వార్డు హనుమాన్ మందిరంలో వినాయక లడ్డు వేలంపాటలో మాజీ కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి పాల్గొని 81 వేలకు కైవసం చేసుకున్నారు. గురువారం 15వ వార్డు మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి ఎన్నెపల్లి లోని హనుమాన్ మందిర్ వినాయకుని లడ్డు వేలంపాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని దగ్గర 7 రోజులపాటు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఏడు రోజులు పూజలు అందుకున్న వినాయకుని భక్తులు, యెన్నెపల్లి కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ఆటలాడుతూ పాటలు పాడుతూ వినాయకుని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నె పల్లి వార్డుకు చెందిన భక్తులు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డూను 1లక్ష 12వేలకు కైవసం చేసుకున్న వెంకట్ రామ్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ ధన్నారం గ్రామంలోనీ హనుమాన్ మందిర్ ఆలయంలో గురువారం వినాయకుని లడ్డూ వేలంపాట పాటను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో పోటీ జరగగా చిట్యాల వెంకట్రాంరెడ్డి 1,12000 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 రోజులు వినాయకుని పూజలు అందుకున్న లడ్డు నాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులు



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి ఎం పి యు పి ఎస్ విద్యార్థులు మండల స్థాయిలో కబడి పోటీ నిర్వహించగా చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన కబ్బడి పోటీల్లో విద్యార్థులు ఉదయ్, విజయ్, మహేష్, అరవింద్, బాలికలలో మానస, రిషిత, మాధవిలు జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారు. జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# టీఎస్ జేఏ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గణనాథునికి విశేషంగా భక్తులు యూత్ సభ్యులు పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రిపోర్టర్ మెదక్ జిల్లా టిఎస్ జె ఏ అధ్యక్షులు చేపూరి సాయిబాబు ఆధ్వర్యంలో నాలుగు వందల పైచిలుకు భక్తులకు ఎటువంటి ఆటకం లేకుండా అన్నదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పొన్న శ్రీను, కర్నూజా భాస్కర్, దిలీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలి...

మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, -జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో ని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘ నంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాల న్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు వరం ఆది కర్మయోగి అభియాన్....



**అక్షరవిజేత మామడ:** ఆది కర్మయోగి అభియాన్ ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన గ్రాస్‌రూట్స్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల సాధికారత కల్పించడం, ప్రతిస్పందనాత్మక పాలనను బలోపేతం చేయడం, స్థానిక నాయకత్వ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రధాని మోదీ దార్శనికతో ప్రారంభించిన ఈ పథకం 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా ప్రయాస్, సబ్కా విశ్వాస్ (సేవ, పరిష్కారం, సమర్పణ)' అనే సూత్రాన్ని ప్రతిబింబించేలా రూపొందిచారు. ఈ చొరవ జనజాతీయ గౌరవ వర్ష్‌లో కీలకమైన భాగంకానుంది. 2047 నాటికి విక్షిత్ భారత్ నిర్మాణానికి ఇది దోహదపడుతుంది. ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నోడల్ అధికారి, మామడ ఎంపీడీవో సుశీల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మామడ మండల పరిషత్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి క్షేత్రస్థాయి ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

అక్షర విజేత



# భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల సేవలు అమూల్యం







## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సమాజంలో విద్యార్థులకు పాఠాలు నేర్పే అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో కంటోన్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన అధ్యాపకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులతో పాటు ప్రస్తుతం విధులలో ఉన్న ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు వారి సేవలను గుర్తించి ప్రశంస పత్రంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భావితరాలకు విద్యను అందించే ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి అందరికీ సాంకేతికత పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. పాఠశాల పూర్తయిన అనంతరం బస్తీలలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ముందుందు మరిన్ని నూతన కార్యక్రమాలు తీసుకుంటామని అధ్యాపకులు తెలిపారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్

**అక్షర విజేత కామేపల్లి:-** కామేపల్లి మండలంలో పలు వినాయక మండపాలను గురువారం నాడు డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి ముదిరాజ్ బజార్ సెంటర్, డిబి సెంటర్ కుమ్మరి బజార్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మరియు కొమ్మినేపల్లి కొత్త కాలనీ సెంటర్లో దాదాపు వెయ్యి మందికి పైగా పాల్గొన్న మహా అన్నదానం కార్యక్రమ%శీ% ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా వర్గాలకతీతంగా పిల్లలు పెద్దలు యువకులు వినాయక నవరాత్రులను ఉత్సాహంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇదేవిధంగా ఆరో తారీకు శనివారం నాడు జరిగే నిమజ్జనా కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలు ప్రమాదాలు లేకుండా జరుపుకున్నప్పుడే ఆ వినాయకుడిని భక్తితో కొలిచినట్లు లెక్క అని తెలిపారు. గత రెండు నెలల నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విఘ్నాలకు ఆధిపత్యం వహిస్తున్న ఆ గణనాధుని కొలిచిన రోజు నుండి ఈనాటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి రైతుల కళ్ళల్లో ఆనందాలు, వచ్చాయని, సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్,



మేకపోతుల మహేష్, షేక్ రబ్బానీ పాషా, షేక్ నాగుల్ మీరా భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు బోడ గణేష్ బోడ రాజు,శీలం పుల్లయ్య, బానోతు లక్ష్మ, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య, షేక్ సొందు, రాయల నాగ శంకర్, తురక బిక్షం, రాయల వెంకన్న, యంద్ర సత్యం, రాయల ఉపేందర్, మనో రవి త్వరగా హరి జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బద్దల సంగయ్య గూడూరు నాగరాజు, పల్లె సంగయ్య, పల్లె వెంకటనారాయణ, చింతల వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, పోతనబోయిన వెంకన్న, ఐతన బోయిన వీరభద్రం గూడూరు ముత్తిలింగం షేక్ మీరంజాని దూగుంట్ల వెంకన్న, కానుగల కృష్ణ





మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 'గీటు రాయి 'ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



**అక్షర విజేత ఖమ్మం:** మొహమ్మద్ ప్రవక్త (సఅసం) జీవిత విశేషాలపై వెలువడిన గీటురాయి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జమాఅతె ఇస్లామి హింద్ స్థానిక కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమంలో బాగంగా నేడు జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ మహిళా శాఖా ఆధ్వర్యంలో కారుణ్యమూర్తి ప్రవక్త ముహమ్మద్ (స అ స) జీవిత విశేషాలపై వెలువడిన గీటురాయి ప్రత్యేక సంచికను సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , మహిల సభ్యులు షహెదా, నస్రీన్. హాజిరా ,సమీనా కౌసర్, తహేసీన్ , నేహ , జబీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సమావేశం లో అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ముహమ్మద్ (స) మానవాళికి మార్గదర్శిగా అల్లాహ్ పంపిన దైవ ప్రవక్త అని అన్నారు. ఆయన జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన బోధనలు యావత్ ప్రపంచానికి ప్రభావితం చేశాయి మానవ జీవితంలోని సమస్త రంగాల్లో ఆయన మార్గదర్శకం చూపారు అన్నారు. మత సహనానికి మరుపేరు మరియు అంతర్జాతీయ శాసనానికి ఆద్యుడు ముహమ్మద్ ప్రవక్త (స), ఆయన బోధనలు నేటి సమాజంలో మానవాళికి రక్షణ కవచనలుగా ఉపయొగపడతాయిని అన్నారు, ప్రమఖ చారిత్రక పరిశోధకులు మైఖేల్ హార్ట్ 100 మంది ప్రముఖుల జీవిత చరిత్ర లను అధ్యయనం చేసి ప్రధమ స్థానంలో మొహమ్మద్ ప్రవక్త ని పేర్కొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను నిమజ్జనం చేసిన విద్యార్థిని విద్యార్థులు





**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం,స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం అని మట్టి వినాయకులను తయారు చేసి నవరాత్రులు పూజించి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పి స్వయం పరిపాలన దినోత్సవంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఈ .తిరుపతి పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాకేష్ షేట్కర్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో మరియు ప్రైవేట్ ఆస్పత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలి... రూరల్ పరిధిలో పోలీసుల భారీ బందోబస్తు.... రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి...



**అక్షర విజేత:రఘునాథపల్లి :** వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని వినాయక నిమర్జన సమయంలో శోభయాత్రలో అల్లర్లు సృష్టిస్తే కేసు నమోదు చేస్తామని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు గురువారం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్మించారో అదేవిధంగా అదేవిధంగా నిమజ్జనం చేసుకొని గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా వినాయక ఉత్సవ కమిటీ, క్రమబద్ధకరణ చేసుకోవాలని అన్నారు డీ జే లు అదే విధంగా వచ్చే బాక్సులతో గ్రామస్తులు ఇబ్బంది కలవకుండా చూసుకోవాలని కోరారు నిమజ్జనం పేరిట ఎదురెదురు శోభాయాత్రలో వెళ్లి గొడవలకు దిగి వారి పైన కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు పోలీసులు ఎప్పటికప్పుడు నిమగ్నం పైన పరిశీలన చేస్తుందని నిమగ్నం సమయంలో చెరువులు కుంటలు వద్ద అప్రమత్తంగా ఉంటూ నిమజ్జనం చేసుకోవాలని లోతుకు వెళ్ళ0 ప్రాణయ పసితికి తెచ్చుకోవద్దని సూచించారు రూరల్ పరిధిలో రఘునాథపల్లి లింగాల గణపురం చిల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.. శోభయాత్ర మార్గాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటారన్నారు క్రాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని. నిమజ్జని ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు

# తుర్కయంజాల్ రైతు సహకార సంఘంను సందర్శించిన ఉత్తరప్రదేశ్ అధికారులు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** హైదరాబాద్ లో జరుగుతున్న సహకార సమ్మిట్ సందర్భంగా తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘమునకు యోగేష్ కుమార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సహకార రిజిస్ట్రార్, కమిషనర్ కె.నంతకుమార్ తమిళనాడు రాష్ట్ర సహకార రిజిస్ట్రార్, కమిషనర్ సంఘమును సందర్శించి సంఘ అధ్యక్షులు చైర్మన్, టిజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యని కలిసి సంఘ పనితీరును, అభివృద్ధికి దోహదపడు అంశాల గురించి తెలుసుకొని, సంఘములోని సభ్యులకు అందించే సేవలు సంఘ అభివృద్ధికి కొరకు చేపట్టిన చర్యలు, పనివిధానము, సంఘ అభివృద్ధి గురించి ప్రశంసించారు. అనంతరం సంఘ గోదాములు సందర్శించి ఏక్ పేడ్ మాకానామ్ లో బాగముగా మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డిసిఓ సి.సుధాకర్, ఏ.ఆర్ బి.నాగేశ్వరరావు, సంఘ సెక్రటరీ వై.రాందాస్, సంఘ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రోత్సవాలు

అందరి పూజలు పలించాలి..

విఘ్నగణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి..:

బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..

మాజీమంత్రి జగదీష్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణపతి నవరాత్రుల సందర్భంగా అందరు చేసే పూజలు ఫలించాలని.. విఘ్న గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిఎ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ 27వ వార్డ్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గురువారం %దీ=ా% జిల్లా నాయకులు కెక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ వద్ద ప్రత్యేక పూజల్లో అయన పాల్గొని మాట్లాడారు. ఐక్యతతో కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ వినాయకచవితి అని.. గణపతి నవరాత్రి పూజలతో పాటు నిమజ్జనం వేడుకను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అయన కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి - సునీత దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సారథ్యంలో సూర్యాపేట మరింత అభివృద్ధి చెందాలని వారి పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, బైరు వెంకన్న గౌడ్, రాపర్తి శీను, రాపర్తి సైదులు, కెక్కిరేణి ఆనంద్ గౌడ్, రాపర్తి జానయ్య, దుర్గయ్య, రవి, శివ, వెంకన్న, రాజు, శివసంకీర్త్, సాయి, మణిదీప్లి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా బిపి షుగర్ వెయిట్ టెస్టులు...



**అక్షరవిజేత, దేవరకొండ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప నగర్ లోని గణేష్ మండపం వద్ద ఉదయం 9 గంటలకు గవర్నర్ పి ఎం జె ఎఫ్ రేపాల మదన్మోహన్ రావు పి ఎం జె ఎఫ్ లయన్ కోడె సతీష్ కుమార్ దాతృత్వంతో సహస్ర క్లబ్బు అయ్యప్ప నగర్ గణేష్ మండపం వద్ద ఉచితంగా బీపీ షుగర్ వెయిట్ టెస్టులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ శివపార్వతి, డి సి చెరుపల్లి జయలక్ష్మి,డిసి గాజుల ఉషారాణి, గడిసి ట్రెజరర్, తిప్పర్తి రేఖా రెడ్డి, జెడ్ సి వనం శ్రీనివాసులు, వొకేషనల్ కాలేజ్ స్టూడెంట్స్ పి రోజా జె అనూష కే సునీత వీరు 41 మందికి బీపీ షుగర్ వెయిట్ టెస్ట్ నిర్వహించారు.

# ఏర్గట్ల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, ఏర్గట్ల :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గురువు గొప్పతనాన్ని గూర్చి చక్కగా ఉపన్యాసాలు, పాటలతో వివరించారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు గురువుల గొప్పతనాన్ని గూర్చి విద్యార్థులకు చాలా చక్కగా పాటల రూపంలో కథల రూపంలో వివరించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణచార్యులు మాట్లాడుతూ గురువుల గొప్పతనాన్ని తెలియజేస్తూ, ఎవరైతే గురువులను గౌరవిస్తారో, గురువులు చెప్పిన మాటలను తూ.చ తప్పకుండా ఎవరైతే పాటిస్తారో వాళ్లు భవిష్యత్తులో గొప్పవాళ్లుగా ఎదుగుతారని తెలియజేసారు. విద్యార్థులు నిరంతరం గురువుల చెప్పే పాఠాలను చక్కగా వినాలని, ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని తెలిపాడు. ఆ తర్వాత పాఠశాల తరఫున ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రసాద్, శ్రీనివాస్, విజయ్, రాజ నర్సయ్య ప్రవీణ్ శర్మ, రాజేందర్, గంగమోహన్, ట్వింకిల్, గంగాధర్, సమత, జ్యోతి, కోమలి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే,కించపరిచే పోస్టులు చేయకండి

ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోండి.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

ఎస్ఐ పి రామారావు



**అక్షర విజేత వైరా:-** సామాజిక మాధ్యమాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దుష్ ప్రచారం,ఇతరుల మనోభాలు దెబ్బతీసే విధంగా గ్రూపులలో పోస్టులు పెడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.సామాజిక మాధ్యమాలు అయినా ఇంస్టాగ్రామ్,వాట్సాప్ ఫేస్బుక్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కించపరిచే విధంగా పోస్ట్ చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రూపుల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే మెసేజ్లు వస్తే వాటిని ఫార్వర్డ్ చేసిన అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు చాలా జాగ్రత్తగా ఉండాలని గ్రూపులో తప్పుడు పోస్టులు ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే పోస్టు పెడితే వెంటనే వారిని గ్రూపు నుంచి రిమూవ్ చేసి వాటిని తొలగించాలని లేకపోతే గ్రూప్ అడ్మిన్ కూడా ఇబ్బంది పడతారని హెచ్చరించారు.

# మల్కాపూర్ హనుమాన్ మందిరంలో వినాయకుణ్ణి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా మల్కాపూర్ హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయకుడికి గురువారం ప్రముఖ నేతలు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గణపతి బప్పకు మొక్కులు పెట్టి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, మాజీ ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు సుభాష్ చంద్రబోస్, ప్రశాంత్, ప్రవీణ్, కమిటీ సభ్యులు సురేందర్, కిరణ్, నందు, ప్రవీణ్ కుమార్, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో శోభాయమానంగా జరుగుతున్న ఉత్సవాలు ప్రజలలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని, సామాజిక ఐక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తున్నాయని నేతలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# మిషన్ భగీరథ కార్మికుల దుస్థితిపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ ఆగ్రహం



**అక్షర విజేత ఖమ్మం:-** మిషన్ భగీరథ ప్రాజెక్ట్‌లో నెలలుగా వేతనాలు అందక వేలాది కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల కార్మికులు జీతాలు పొందలేకపోవడం, కనీస హక్కులైన ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కూడా అందకపోవడం కార్మికులపై తీవ్రమైన అన్యాయమని ఆయన అన్నారు. ఈ అంశంపై ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ పరిస్థితుల వెనుక కాంగ్రెస్ పార్టీ అవినీతి, కమిషన్ల రాజకీయాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ అంటే కమిషన్ల పార్టీ" అని ఎద్దేవా చేసిన ఆయన, ఇలాంటి పాలనలో "తెలంగాణకు విముక్తి ఎన్నడూ రాదని" వ్యాఖ్యానించారు.

# మహోన్నతమైన సేవ ఉపాధ్యాయ వృత్తి మాజీ ఎంపీ నామ

### గురువులే భవిష్యత్ మార్గనిర్దేశకులు



**అక్షర విజేత ఖమ్మం:-** భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు. ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తన ఆలోచనలతో, తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన పాఠాలు, తత్వాలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మరింత గౌరవం చూపాలని, పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి వేదికలగా మారాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్ పెరిగిన, జీవన విలువలను అందించేది గురువులే అని, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గురువులకు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు వెడల్పు పనులకు 9 కోట్ల మంజూరు

### మల్ రెడ్డి బ్రదర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల శేఖర్ గౌడ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగాపూర్ నుండి దాద్ పల్లి వరకు డబుల్ రోడ్డు విస్తరణకు 9 కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని పాలకూర్ల శేఖర్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం దాద్ పల్లి గ్రామస్తుడైన కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు పాలకూర్ల శేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచాల మండలం పరిధిలోని రంగాపూర్ నుండి దాచుపల్లి వరకు డబల్ రోడ్డు విస్తరణ పనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 9 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఈ రోడ్డు ఇరుకుగా ఉన్నదన్న విషయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డిని కోరిన వెంటనే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలలో గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా మల్యాల మండల ప్రజాప్రరిషత్ కార్యాలయంలో గురువారం ఎంఈఓ యన్.జయసింహా రావు అధ్యక్షతన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో వసంత ఎంపీడీవో స్వాతి పాల్గొన్నారు.మండలంలో సెలక్షన్ కమిటీ ద్వారా 9 మంది ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులని ఎన్నుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,యంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి ఎడమ మోహన్ రెడ్డి బహిష్కరణ

### పార్టీ పెద్దలపై అనుచిత వ్యాఖ్యల చేసిన ఎడమ మోహన్ రెడ్డి పై ఆగ్రహం

### కాంగ్రెస్ పార్టీ నుంచి ఎడమ మోహన్ రెడ్డిని బహిష్కరించాం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్






**అక్షర విజేత మహేశ్వరం :** గత కొంతకాలంగా పార్టీ పెద్దలు, ముఖ్యమంత్రి సహా ఇతర మహేశ్వరం నియోజకవర్గ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ. పార్టీ శ్రేణులను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని టీపీసీసీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తిన కాంగ్రెస్ శ్రేణులు. ఎడమ మోహన్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సోషల్ మీడియాలో పార్టీ నాయకులను విమర్శిస్తూ. పోస్టులు పెట్టడంపై మహేశ్వరం నియోజకవర్గం శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఏ నాయకుడిపైనా విమర్శలు చేసినా. పరుషపదజాలం వాడినా. దూషించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాకి ఈశ్వర్ సహా కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు ఎడమ మోహన్ రెడ్డిని ఎవరూ ఆహ్వానించ వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నాయి.

# జిల్లా మహాసభకు పెద్ద ఎత్తున జర్నలిస్టు తరలి రావాలి





### అత్యంత వైభవంగా జిల్లా మహాసభలను నిర్వహిద్దాం

### ఈనెల 26న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్

### టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు

**అక్షర విజేత మహేశ్వరం :** ఈనెల 26 న మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే టి డబ్ల్యు జేఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున జిల్లా నుండి జర్నలిస్టులను తరలించాలని జిల్లా మహాసభ కమిటీ చైర్మన్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కొత్తూరు గేటు వద్ద మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా,కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్,టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలను మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక జర్నలిస్టు నిరంతరం కృషి చేయాలని దాంతోపాటు కొత్త సభ్యులను యూనియన్ లో చేర్పించుకుంటూ సంఖ్యా బలం పెంచుకుంటూ సంఘం అభివృద్ధితోపాటు జిల్లా మహాసభలను చరిత్రలో నిలిచిపోయే విధంగా ఘనంగా నిర్వహించాలని ఈ మహాసభలకు జిల్లా మంత్రులు ఐఏఎస్ ఆఫీసర్లు వివిధ రంగాల నుండి విఐపి లను ఆహ్వానించడం జరుగుతుంది కావున ఈ మహాసభలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకుంటూ ఘనంగా నిర్వహించడానికి జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు ఐక్యమత్యంగా కలిసి పని చేసుకుంటూ ముందుకు సాగాలని జిల్లా మాసభలు విజయవంతం అయ్యేవరకు ప్రతి వారికి కేటాయించిన పని పూర్తి చేసి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్, కందుకూరు,మహేశ్వరం, సరూర్నగర్ మండలాల నుండి ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దేశ సంక్షేమమే కేంద్రం లోని బిజెపి ప్రభుత్వ లక్ష్యం

### ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ తగ్గింపు

### ప్రధాని మోదీ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న దేశ ప్రజలు

### భారీగా తగ్గనున్న ధరలు

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

### వరంగల్ చౌరస్తాలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని, ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జిఎస్టి ధరలను భారీగా తగ్గించడం హర్షనీయమని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. దేశంలోని ప్రజల ఆరోగ్య భద్రత, మధ్యతరగతి కుటుంబాలకు అన్ని విధాలా లబ్ది చేర్చేల ప్రధ్యానత మోదీ, ఆర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్ జీఎస్టీ వారీగా తగ్గించడాన్నే స్వాగతిస్తూ గురువారం కేంద్రానికి కృతజ్ఞతగా వరంగల్లో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు తో వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా, ఫ్లోటర్ పాలసీలు, సీనియర్ సిటిజన్ పాలసీల ప్రీమియంపై జీఎస్టీని పూర్తిగా రద్దుఅయినట్టు పేర్కొన్నారు. వ్యాపారులకు జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిటర్నుల ఫైలింగ్, రీఫండ్ ప్రక్రియలను సులభతరం కావడమే కాక, మానవ శ్రమ అవసరమయ్యే పరిశ్రమలను ప్రోత్సహించేలా చర్యలు కేంద్రం తీసుకోవడం ఆనందంగా ఉందని గంట రవికుమార్ పేర్కొన్నారు. ఓవైపు అమెరికా కుట్రపూరితంగా భారతదేశ పై సుంకాల భారం మోపుతున్న నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం జీఎస్టీ ని గణనీయంగా తగ్గించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రధాని మోదీ తన దౌర్యంతో ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని ప్రతిభను చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోగికార్ అనిల్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకుల రఘునారెడ్డి, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్, బిజెపి నాయకులు అంకాల జనార్ధన్, అల్లి అజయ్, జెట్లింగ్ శివప్రసాద్, కందుకూరి శ్రీనివాస్, కందగట్ల మల్లికార్జున్, పనికేలా శ్రీనివాస్,నలివేల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు పబ్బ ఉమాదేవి, కూరతోట రాజేశ్వరి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం







### బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు

### దేవభక్తుని ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**అక్షర విజేత ఖమ్మం:-** అన్నం పరబ్రహ్మస్వరూపమని, ఎదుటివారి కడుపు నింపేందుకు అన్నదానం చేయడం దేవుడు తనకిచ్చిన అదృష్టమని బీఆర్ఎస్ ఖమ్మం నగర యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు అన్నారు. ఖమ్మంలోని 8వ డివిజన్ గోపాలపురం రామాలయం నందు గల వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ కొత్త కాలనీ, వైయస్సార్ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ల నందు గల వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అన్నదాన కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు నవరాత్రులను విజయవంతం చేశారని, వారికి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడో సురేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, 8వ డివిజన్ నాయకులు జాలఅభిజిత్, వడ్రానపు శీను,చింతల భాస్కర్, అజ్మీర్ గాంధీ, రామ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, రాము, సతీష్, పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ సంస్కృతికి 'ఓనమ్' ప్రతీక



తిరుమల నర్సింగ్ కళాశాలలో ఓనం వేడుకల్లో హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేరళ రాష్ట్ర మలయాళీ ప్రజల సంస్కృతి, సంప్రదాయానికి 'ఓనమ్' పండగ ప్రతీకగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులోని తిరుమల నర్సింగ్ అకాడమీలో గురువారం నిర్వహించిన 'ఓనమ్' పండగ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కేరళ రాష్ట్ర యువతీ, యువకులు తమ సంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షణగా నిలిచారు. కేరళ డ్రమ్ వాయిద్యం ఎంతగానో ఆకట్టుకుంది. కేరళ నృత్యం అహుతుల్ని ఎంతగానో అలరించింది. ఉట్టికొట్టే ఆట ఉత్సాహం నింపింది. వామనుడి అవతారంలో పాతాళంలోకి వచ్చిన విష్ణుమూర్తి చేత అణచివేయబడ్డ బలిచక్రవర్తి ఒక కోరిక అడుగుతాడు. బలి చక్రవర్తి కోరిక మేరకు విష్ణుమూర్తి వరమిస్తాడు. ప్రతీ ఏడాది బలి చక్రవర్తి తన ప్రజలను కలుసుకునేందుకు వచ్చేలా వరమిస్తాడు. ఆత్మరూపంలో భూమిపైకి వస్తాడని కేరళీయుల ప్రగాఢ నమ్మకం. ఈ పూరాణ కథను మలయాళీలు ప్రదర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేళల నృత్యం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. తాను వైద్యుడినేనని, నర్సింగ్ విద్య అభ్యసిస్తున్న మీకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పారా మెడికల్ విద్యా సంస్థలు ఉండాలని ఎంతో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలో తిరుమల సంస్థల అధినేత పరమేశ్వర్రెడ్డి ఎంతో సేవ చేశారని, విద్యాదానం చేస్తున్నారని ప్రశంసించారు. తిరుమల నర్సింగ్ అకాడమీ చైర్మన్ డా. పరమేశ్వర్రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపల్ డా. ప్రతిభ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు శేఖర్ గౌడ్, సాయిరెడ్డి, ధర్మాగౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఏడుగురికి జైలు శిక్ష, 9 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 16మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం గురువారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపరచగా 9 మందికి రూ.12వేలు జరిమానా విధించగా మరో 7గురికి జైలు శిక్ష విధించారని ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. జైలు శిక్ష పడిన వారిలో పాతూరి మహేష్ (నాందేవాడ), పరుచూరి రమేష్ (నర్సారెడ్డిపేట), వేముల రమేష్ (సికింద్రాబాద్), సద్దుల సాయిలు (చిక్కిలి), రమావత్ బన్సీ (మాధవ్ నగర్) అనే వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష, వడ్ల చిరంజీవి (మీర్జాపూర్), సయ్యద్ షఫీ (బోకర్) అను వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు.

# విజేతలకు బహుమతి ప్రధానం అందజేత

**అక్షర విజేత గజ్వేల్ :** మర్కూక్ మండల స్థాయి 69వ ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మర్కూక్ మండల విద్యాధికారి ఏ వెంకట్ రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల జీవితాలలో అతిముఖ్యమని వారికి పట్టుదల క్రమశిక్షణ ఆరోగ్యకరమైనపోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని, ఆటలలో ఎలా ఇష్టంగా విజయం సాధిస్తున్నాము చదువులో సాధించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. పిఆర్ టి యు మండల అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ శారీర ఆరోగ్యానికి , మనసుతో ఉల్లాసానికి ఆటలు దోహదపడతాయని విద్యార్థులందరూ కంప్యూటర్ గేమ్స్ వదిలిపెట్టి స్కూల్ గేమ్స్ ఆడిన ఉన్నత ఆదర్శాలను అలవర్చుకోవాలని , విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల స్థాయి క్రీడలను అనేక వ్యయప్రయాసలకు పట్టుకొని విజయవంతంగా క్రీడలను పూర్తి చేయడానికి




సహకరించిన దాతలు, బహుమతుల దాత, బబ్బూరి మల్లేశం గౌడ్ కి, రెండు రోజులు రుచికరమైన భోజనాన్ని అందించిన మోర్స్ కరుణాకర్ రెడ్డికి మండల స్థాయి క్రీడా కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతుల ప్రధానం అతిధుల చేతుల మీదుగా చేయబడింది. బాలబాలికలకు అండర్ 14, అండర్ 17, విభాగములలో వాలీబాల్ కబడ్డీ కోకో అంశాలలో బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్కూక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వెంకటేశం, చేబర్తి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, పాములపర్తి ప్రధానోపాధ్యాయ లతీ సైదా , పి ఆర్ టి యు మండలం అధ్యక్షులు శ్రీనివాసరావు,పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, యూటీఫ్ అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం బాల నరసయ్యలు, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు , రెండు రోజులపాటు ఆటలను విజయవంతంగా నిర్వహించిన పిడి రజిని, పియిటీ స్వామి, నీలాదేవి లకు మండల కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి








## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. కాగా, గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రం అందించిన

## మహేశ్వరం భారతీయ జనతా పార్టీ నాయకులు

## మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,కి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు, మహేశ్వరం ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాన్ని గత 2014 నుండి 2025 వరకు ఒక్కొక్కటిగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు హెడ్ క్వార్టర్ నుంచి కుట్రపూర్వకంగా దూరం చేయడం జరుగుతుంది ప్రభుత్వ కార్యాలయాలకు, మెడికల్ కాలేజ్ కి సిగిరిపురం రెవిన్యూలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 84 లో రైతులు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం ఇవ్వడానికి సుముఖంగా ఉన్న ప్రభుత్వం స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం హెడ్ క్వార్టర్ కి వెన్నుపోటు పొడచడం జరుగుతుంది మహేశ్వరం హెడ్క్వార్టర్ కాడికి రావాల్సినటువంటి డీసీపీ ఆఫీస్, ఎసిబి ఆఫీస్, ఆర్ డి ఓ ఆఫీస్ మార్కెట్ యార్డ్ గత రెండు నెలల క్రితం ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని చెప్పి వారి సొంత హెచ్ఆర్ పెరుగుదల కోసం ప్రభుత్వ ఉద్యోగి ఇక్కడ ఉన్నటువంటి ఐ సి డి ఎస్ ఆఫీస్ మంకాలకి తరలించడం జరిగింది అదేవిధంగా ఎస్ఆర్ఓ ఆఫీస్ కూడా ఇక్కడి నుంచి మంకాలకి తరలిస్తారనిచెప్పి పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది ప్రభుత్వం ప్రస్తుతం చూస్తే మహేశ్వరం హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి రేషన్ నిలువ చేసేటటువంటి గోదామును కూడా తరలించాలని



చెప్పి అధికారులు చూడడం విడ్డూరం కావున స్థానిక శాసన సభ్యురాలు వెంటనే స్పందించాలి లేనియెడల తమరు రాజీనామా చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించాలి లేనియెడల గ్రామాలలో తిరగనివ్వమని చెప్పి హెచ్చరిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతల సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్ సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రావణ్ రాష్ట్ర నాయకులు పంతు నాయక్,మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఫరీద్,బూత్ అధ్యక్షులు సాయినాథ్,మాజీ వార్డ్ సభ్యులు కాకి పరమేష్ రాజుగారు , బిజెపి సీనియర్ నాయకులు టెంగిరికారి నాగేష్, రుద్ర నాగరాజు బిజెపి నాయకులు చిన్నం జంగయ్య, బొమ్మను జంగయ్య, రవీందర్ రెడ్డి, హరిలాల్ భాస్కర్ సందుల గణేష్, శేఖర్,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనరు,

# హరీష్ రావు అవినీతిపరుడు కాదు ఆరడుగుల బుల్లెట్టు




మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హరీష్ రావు అవినీతిపరుడు కాదని ఆరడుగుల బుల్లెట్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.కేసీఆర్ వ్యక్తిగత సంబంధాల కన్న పార్టీ ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇస్తారనీ,వారి నిర్ణయాలను అందరము స్వాగతిస్తామని అన్నారు.హరీష్ రావు పైన సంతోష్ కుమార్ పైన కవిత వ్యాఖ్యలు బాధకారమని అన్నారు.ఆ వ్యాఖ్యల వెనుక ఏదో బలమైన శక్తి ఉందనీ, కెసిఆర్ కుటుంబాన్ని చీల్చాలని కుట్ర చేస్తూ కవితక్క ప్రేరేపిస్తున్నారు. ఎవరి ఉచ్చులోనో పడి వారికీ బలం చేకూర్చడానికి, వారి కుట్రలకు, మాటలకు కవిత లొంగిపోవడం బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం లో 10సంవత్సరాల కెసిఆర్ పాలనలో ప్రతిపక్షంలో కెసిఆర్ వెన్నంటే ఉన్న నిస్వార్థ నాయకుడు హరీశ్‌రావు అని కొనియాడారు.జోగినిపల్లి సంతోష్ కుమార్ ఎప్పుడు కెసిఆర్ కి అత్యంత నమ్మకస్తుడని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడిన సాహసవంతమైన ఉద్యమకారుడు హరీష్ రావు అని అన్నారు.రాష్ట్రానికి ముఖ్యంగా సిద్ధిపేటకు కేసీఆర్ ఇచ్చిన గొప్ప వరం హరీష్ రావు అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, క్షేమం కోసం పోరాడుతున్న గొప్ప నాయకుడు హరీష్ రావు అని అన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను, ఆరోపణలను, తప్పులను హరీశ్ రావు ఎప్పటికప్పుడు ఆధారాలతో రుజువు చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా పోయిందనీ అన్నారు. హరీష్ రావుని రాజకీయపరంగా ఎదురుకోలేక ఇతర పార్టీలు ఇలాంటి కుట్రలకు తెర లేపుతున్నాయి.రాజకీయాల్లో అబద్ధం వేగంగా వ్యాపిస్తుందనీ, ఎవరో చేసిన కుట్రలో మీరు కీలుబొమ్మగా మారి, నిజాన్ని దాచి, అబద్ధాన్ని సృష్టించి, ఒకరి మీద నిందలు వేస్తే మీ రాజకీయ భవిష్యత్తు అంధకారంగా మారుతుందని కవిత దయచేసి గమనించాలని అన్నారు.

# 10న జిల్లాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రాక డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్



**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 10 న జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం రానున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు.గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం. బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరు అయినారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఈనెల 10-09-2025 తేదీన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం పర్యటనను జయప్రదం చేయాలని. దళితులకు సామాజిక న్యాయం. ఆర్థిక న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు అనేక విధాలుగా న్యాయం జరిగిందని ఆరోజు ఇందిరా గాంధీ దళితులకు భూమి పంచడం కానివ్వండి దళితులకు ఇండ్లు ఇచ్చినది పార్టీ అంతేకాదు దళితులను రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయిలో ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ దానికి ఉదాహరణ ఈరోజు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఉండడం తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవి అసెంబ్లీ స్పీకర్ పదవి మంత్రి మండలి నలుగురికి దళితులకు అవకాశం ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు



న్యాయం జరిగిందని. కాంగ్రెస్ అంటేనే దళితుల పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు కోసం ప్రతి ఒక్క దళితులు కష్టపడి పనిచేయాలని ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను సమస్య పరిష్కరించి ఎస్సీలలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాట ఇచ్చిన పార్టీ నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ ఈనెల 10 వ తేదీన జరగబోయే దళిత సదస్సుకి విచ్చేయుచున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు అయిన ప ప్రీతం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రీచిన్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం టౌన్ లోని 20 డివిజన్లో నూతనంగా నిర్మించబడిన రీచ్ ఇన్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను డాక్టర్ తుమ్మల యుగందర్ ఘనంగా ప్రారంభించారు.రీచ్ ఇన్ మీడియా వ్యవస్థాపకులు బంటు చరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియాపై ప్రభావితం చెందుతున్న ఈ రోజుల్లో చిన్న తరహా పరిశ్రమల నుండి పెద్దపెద్ద కంపెనీల వరకు వారి యొక్క వ్యాపారాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ వారి వ్యాపారాలను మరింత ముందుకు తీసుకెళ్తూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని అనుసరించి అతి సులభంగా వ్యాపారాన్ని లాభం దిశగా తీసుకెళ్తమని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాళం సతీష్ మహమ్మద్ ఆశ్రిఫ్ తుపాకుల శీను బెల్లంకొండ వాసు క్రాంతి కుమార్ తుంపల కృష్ణ మోహన్ ఎల్నాటి కోటి కమతం రామకృష్ణ నరాల నరేష్ మోహన్ నాయుడు పత్తికొండ శ్రీను చల్లా ప్రతిభారెడ్డి వంకాయల వేణు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, భార్య జ్ఞాపకార్థం నిరుపేద మేరు మహిళలకు చీరల పంపిణీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తన తల్లి, భార్య జ్ఞాపకార్థం ఓ వ్యక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మేరు జెండాగల్లీ మేరు సంఘంలో గురువారం దీకొండ సురేందర్ అనే మేరు సోదరుడు 150 చీరలను నిరుపేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నానని, తాను పుట్టి పెరిగిన నిజామాబాద్ మేరు కులానికి చెందిన నిరుపేద మహిళలకు తన తల్లి దీకొండ కౌసల్య, భార్య దీకొండ విజయల జ్ఞాపకర్థం సుమారు 150 మంది మహిళలకు చీరలు అందించానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మేరు సంఘ ప్రధాన కార్యదర్శి కొట్టూరు దేవదాస్, నగర మేరు సంఘ అధ్యక్షులు మంతెన దశరథ్, జగ్గర్ టైలర్ కొట్టూరు అంజయ్య, పెద్ద బజార్ తర్ప అధ్యక్షులు కొట్టూరు ధర్మపురి, తర్ప మేరు నాయకులు కష్టె రవి, పుట్టకోట పాండు, మేరు కుల నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను తాటిపెల్లి గురుకుల పాఠశాలలో సెప్టెంబర్ 9వ తేదీన అండర్14,అండర్ 17 బాలికలకు సెప్టెంబర్ 10 వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ,ఖో- ఖో,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలలో క్రీడాకారులను ఎంపిక చేసి సెప్టెంబర్ 16వ తేదీ నుండి జగిత్యాల జిల్లాలో జరుగనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొను మండల జట్లను ఎంపిక చేయనున్నామని, మండలములోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవచ్చునని ఎంఈఓ జయసింహ రావు తెలిపారు.పోటీలలో పాల్గొనే విద్యార్థులు జన్మదిన, తరగతి సర్టిఫికెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల చే ధృవీకరణ చేయించి తీసుక రావాల్సిందిగా కోరారు.

# గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో రేపు జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేపట్టిన పదవుల గురించి ఆయన దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలియజేశారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888వ సంవత్సరము మద్రాసులోని తిరుత్తని గ్రామంలో జన్మించారని తెలిపారు ఆయన గొప్ప తత్వవేత్తయని రాజనీతిజ్ఞుడని ఆయన భారతదేశానికి ఎనలేని సేవ చేశారని పలువురు ఉపాధ్యాయులు కొనియాడుతూ ప్రసంగించారు ఇట్టి సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ విద్యాసాగర్ రావు సీనియర్ ఉపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య మాధవరపు శారద సంఘనభట్ల సురేందర్ బండపల్లి మల్లికార్జున్ జూనియర్ అసిస్టెంట్ పి ఉదయ్ కుమార్ సి ఆర్ పి లు సురేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

# 20 లక్షలకు పైగా రేషన్ కార్డులు పొందిన జిల్లా రంగారెడ్డి జిల్లా

జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అంతేలా మా సిబ్బంది సమిష్టి కృషి చేస్తున్నాం.

రంగారెడ్డి జిల్లా డిసిఎస్ఓ వనజాత.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ నెలకు గాను మొత్తం మంజూరైన బియ్యం 9444 మెట్రిక్ టన్నులు రావడం జరిగింది. దాదాపు 6,4040 మంది కార్డుదారులు వినియోగించుకోనున్నారు. కొత్తగా 46 వేల కార్డులకు అనుమతి ఇచ్చాము. వీరు కూడా ఈనెల రేషన్ కార్డు ద్వారా సరుకులు తీసుకోనున్నారు అని రంగారెడ్డి జిల్లా డిసిఎస్ఓ వనజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎవరైతే ఆగస్టు నెల 14 లోపల అనుమతి తీసుకున్నారో ఈనెల రేషన్ కార్డు ద్వారా బియ్యం తీసుకోవడానికి అవకాశం ఉన్నది, ఎవరైతే ఆగస్టు 14 తర్వాత అనుమతి తీసుకున్నారో వారు వచ్చేనెల అక్టోబర్ లో బియ్యం తీసుకోవడానికి అవకాశం ఉంది. దాదాపుగా 20 లక్షలకు పైగా రేషన్ కార్డులు పొంది ఉన్న అతిపెద్ద జిల్లాగా రంగారెడ్డి జిల్లా ఉంది అన్నారు. అందరికీ కూడా రేషన్ అందుతూ అందరు కూడా రాబోయే పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాం అన్నారు. జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అంతేలా మా సిబ్బంది అందరూ శాసక్తుల పనిచేస్తున్నామని ఇకపై కూడా ఇదేవిధంగా పనిచేసే అందరికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు పోలీసుల నుండి అట్లస్, నిఘంటువుల పంపిణీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** పోలీస్ మిత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కళ్యాణ్ కలిసి గన్నారంలోని గిరిజన సంక్షేమ కాగజ్ నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, ఎస్ఐ నివాస పాఠశాలలో విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 50 అట్లస్ పుస్తకాలు, 10 ఆక్స్ఫర్డ్ నిఘంటువులను అందజేసి వారిలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించారు. సమాజం అభివృద్ధికి చదువే పునాది అని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేపర్ మిల్లులో ప్రమాదం యాజమాన్యం బాధ్యత వహించాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సిర్పూర్ పేపర్ మిల్లులో ఫైబర్ లైన్ వద్ద పనిచేస్తున్న అన్నం దాసరి భాస్కర్ పై వేడి నీరు పడటంతో 80% గాయాలయ్యాయి. కాగజ్ నగర్లో ప్రథమ చికిత్స అనంతరం అతన్ని హైదరాబాదకు తరలించారు. ఈ ఘటనపై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎమ్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ గురువారం డిమాండ్ చేశారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధితునికి న్యాయం చేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని ఆయన కోరారు.

# దైవభక్తి, సంస్కృతి సంప్రదాయాలు యువత అలవర్చుకోవాలి

శ్రీ వాసవి కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్.

శ్రీ వాసవి ఒకేషనల్ కళాశాలలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కేంద్రంలో శ్రీ వాసవి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుని పూజలు కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు, యువత, దైవభక్తితో, సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలో విద్యార్థులు శ్రద్ధ, పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, విజ్ఞాలు అందించే వినాయక స్వామిని వేడుకొని విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శేఖర్, ప్రిన్సిపాల్ విక్రమ్, ఉపాధ్యాయులు సుధాకర్, సురేష్, శోభారాణి, లావణ్య, మమత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణం లోని రామకృష్ణ సేవాసమితి ద్వారా నిర్వహిస్తున్నటువంటి నిరుపేదల అంత్యక్రియలలో బాంగంగా04-09-2025 గురువారం చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నివాసం ఉంటున్న బైరి రామమ్మ కుమారుడు శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా వృద్ధురాలు రామమ్మ ఒంటరి కావడం చాలా బాధాకరమైనటువంటి విషయం. అంత్యక్రియల ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా 3 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మహేశుని సంధ్య-మల్లేశం స్పందించి అంత్యక్రియలకు 5000/-రూ. రామకృష్ణ సేవా సమితి సత్సంగ్ వ్యవహారాల ఇన్చార్జ్ ఉడుత శంకరార్య చేతులమీదుగా ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్యగారు, పాల్గొన్నారు. మృతుడు భైరి శంకర్ సమీప బంధువులు సేవా సమితి సభ్యులకు అంత్యక్రియల ఆర్థిక సహాయ దాత మహేశుని సంధ్య-మల్లేశం కీ కృతజ్ఞతలు తెలియజేశారు

# పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి మాతృదేవోభవ కానుకనర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. నవీన్ గుప్తా ఆధ్వర్యంలో !!






**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చెంది, రత్నాపూర్, శివంపేట్ అంగన్వాడి కేంద్రాలలో, నమోదయి ఉన్న గర్భిణీ స్త్రీలకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాతృదేవోభవ కానుక కింద ప్రోటీన్ పౌడర్, ఐరన్ సిరప్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా రాజకీయాలకు సంబంధం లేని కార్యక్రమమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ప్రోటీన్ వలన కలిగే లాభాల గురించి తెలిపారు. ప్రోటీన్ రక్త పరిమాణం పెరగడానికి, కణజాలాల పెరుగుదలకు మరియు ఆరోగ్యకరమైన గర్భధారణకు ప్రోటీన్ చాలా అవసరమని,శిశువు కణజాలాల పెరుగుదల, రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధికి ప్రోటీన్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి గ్రామంలో, పంపిణీ చేయడం జరుగుతుందని, మిగతా గ్రామాలకు రేపటినుండి స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎలాంటి రాజకీయం సంబంధం లేదని నా సొంత డబ్బు ద్వారానే వీటిని పంపిణీ చేస్తున్నానని, దయచేసి ప్రతి ఒక్క ఆడబిడ్డ వీటిని క్రమం తప్పకుండా వాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, మాజీ నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు, కమలాపూల్ సింగ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, వరాల గణేష్, అలీ, గడ్డమీద కృష్ణ గౌడ్, తిరుపతి రాథోడ్ అంగన్వాడి సూపర్వైజర్ సంతోష, టీచర్లు, శివంపేట్ మండల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా గీకురు రవీందర్ నియామకం



**అక్షర విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎంపికయ్యారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశమై శాసనమండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశానుసారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన గీకురు రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజు మత్స్యకారులను చైతన్య పరుస్తూ,మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముదిరాజులు సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ స్థానిక సంస్థలలో ముదిరాజుల ప్రజా ప్రాతినిధ్యాన్ని పెంచుట కొరకు పని చేస్తానన్నారు.త్వరలోనే పూర్తిస్థాయిలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం గార్లు, సహకరించిన రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు, ఏయంసి ఛైర్మెన్ తిరుపతి, కొలకాని నర్సయ్యతో పాటు జిల్లా సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# బాధితుడికి ఎల్ఓసి ద్వారా ఒక్క లక్ష 50వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన మోతే చిన్న యాదయ్య, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డబ్బులు లేక వైద్యం చేయించుకోలేకపోయాడు విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, ప్రోత్సాహంతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సదరు వ్యక్తికి నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం ఎల్ ఓ సి ద్వారా 1 లక్ష 50 వేల రూపాయలు అందజేశారు కార్యక్రమంలో కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణా యాదవ్, పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, స్వర్ణగంటి సంజీవ, బహదూర్ గూడెం మహేందర్, మాజీ వార్డు సభ్యులు జోరల రమేష్, రేవెల్ల చంద్రమౌళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఛాలెంజ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రోత్సవాలు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో ఛాలెంజ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు గణపతికి విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. 8వ రోజు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొని గణనాథుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఇన్స్పెక్టర్ ను శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీకి అభినందనలునని, మండప నిర్వహకులు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని, పండుగలు సమాజంలో ఐక్యతను, స్నేహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల మనసులో భక్తిని, సేవాభావాన్ని పెంపొందించాలని అన్నారు. అలాగే గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, ఆ గణపతి ఆశీస్సులు అందరిపై ఉండి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛాలెంజ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృష్ణ స్వామి, యశ్వంత్, రవి, వేణు, నవీన్, శివ, దశరథ్, చంద్రశేఖర్, నరేష్, మదు, అడ్వకేట్ స్వామి, గజ్వేల్ సాయి, బాలమలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో వినాయక నవరత్రోత్సవాలను పురస్కరించుకొని గురువారం రోజున సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని ,మొదటగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దామోదర అన్నదాన సత్రంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అలయ అర్చకులు మూగునాగరాజుశర్మ, నాగలింగంపతులు,నర్సయ్య పంతులు,తదితరులు, పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీల ఎంపిక

**అక్షర విజేత: చిగురుమామిడి :** బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం కొండాపూర్,ఉల్లంపల్లి గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బింగి రాజేంద్రప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్, లను ఉల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా సుధగోనిరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ మూర్తి తిరుపతి లను కొండాపూర్ యూత్ అధ్యక్షులుగా పైడిపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆల్లెపు నాగరాజు, ఉల్లంపల్లి గ్రామ యూత్ అధ్యక్షులుగా జనవేనిఅనిల్ ,ప్రధాన కార్యదర్శిగాకొత్తపెల్లి వినోద్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ రామోజీ రాజకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది అందుకుగాను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో గ్రామాల్లో బీసీ సంఘాన్ని పట్టిష్టపరిచి బీసీ నాయకులను అధిక సంఖ్యలో గెలిపించు కోవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రాతినిధ్యాన్ని పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణుమాచారి, కొత్తపల్లి సత్యనారాయణ, మార్కా రాజ్ కుమార్ మండల నాయకులు గుడిసె మల్లికార్జున్, మూల శ్రీనివాస్, పచ్చిమట్ల అజయ్, సిరవేణి సంపత్, చీకుట్ల సది తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల శ్రీకాంత్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన బిర్లా సర్వయ్య కుమారుడు బీర్ల శ్రీకాంత్,విద్యుత్ ఘాతానికి గురై తీవ్ర గాయాలతో బయటపడ్డ శ్రీకాంత్ ను మనసాన్పల్లి చౌరస్తాలో గల విజయ్ చంద్ర హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా అమీర్పేట్ మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ రావు, ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,హాస్పిటల్ కు వెళ్లి శ్రీకాంత్ పరిస్థితి డాక్టర్లను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ధర్యం చెప్పి విద్యుత్ అధికారులతో మాట్లాడి తక్షణమే హాస్పిటల్ కు వెళ్లి శ్రీకాంత్ ను చూసి అమీర్పేట్ నుండి కొల్లూరు వెళ్లే విద్యుత్ లైన్ ను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శివంపేట కేజీబీవీ గణిత బోధన ఉపాధ్యాయురాలు!


సకినం రాధిక!!



**అక్షర విజేత ,శివంపేట :** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ శివంపేట్ కు చెందిన గణిత ఉపాధ్యాయురాలు సకినం రాధిక జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కావడం జరిగింది. 2007 లో నియామకం మొదలుకొని నేటి వరకు 18 సంవత్సరాలు గా గణిత బోధన చేస్తూ ఎంతో మంది గిరిజన బాలికలను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయురాలు రాధిక ను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి,మండల విద్యా శాఖ అధికారి బుచ్చ నాయక్ కు కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భం గా పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, మరియు తోటి టీచర్లు స్వరూపరాణి జ్యోతి , జ్వాల,కోమల అన్నపూర్ణ,స్వప్న మొదలగు వారు అభినందనలు తెలియజేశారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కానిస్టేబుల్!

గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్య!!



**అక్షర విజేత, శివంపేట :** ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఫోన్ నెంబర్ బ్లాక్ లో పెట్టడంతో ఓ యువతి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తాళ్లపల్లి తాండలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోత్ కేశ్య మూడవ కూతురు సక్కుబాయి 21, ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. నారాయణఖేడ్ చెందిన సుధాకర్ అలియాస్ సిద్దు, సంగారెడ్డిలో కానిస్టేబుల్గా పనిచేస్తున్నాడు. సుధాకర్ సక్కుబాయి గత రెండేళ్ల క్రితం నుంచి ప్రేమించుకుంటున్నారు. సక్కుబాయి పెళ్లి చేసుకుందామని అడగడంతో సుధాకర్ రెండు నెలల నుంచి ఫోను మాట్లాడటం మానేసి నెంబర్ బ్లాక్ పెట్టాడు. దీంతో మనస్థాపానికి గురైన ఆమె సోమవారం తాళ్లపల్లి తండాలో తన ఇంటి వద్ద గడ్డి మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బహదూర్ పల్లిలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేర్చారు. అక్కడి నుంచి గాంధీ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఘటనపై మృతురాలి తండ్రి కేశ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ మంత్రులు కొండపోచమ్మ, మల్లన్న సాగర్ దగ్గరకి వస్తే కాళేశ్వరం జలాలు కనిపిస్తాయని హితవు








గత ప్రభుత్వం మీద బురద జల్లడం మానేసి రాష్ట్ర ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలంటూ మండిపాటు

గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్:** మర్కూక్ మండల కేంద్రంలోని కొండపోచమ్మ జలాశయం వద్ద గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో, నియోజకవర్గ రైతులతో కలిసి కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించి ఇదిగో కాళేశ్వరం, ఇదిగో కొండపోచమ్మ సాగర్ లో కాళేశ్వరం జలాలు అనే ర్యాలీ తీసి కాళేశ్వరం ప్రాజెక్టు సజీవంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి మీడియా ముఖంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కోటి 50 లక్షల ఎకరాల మాగానిగా చేసి రైతును రారాజుగా చేయడానికి అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు. రాష్ట్రంలో కాళేశ్వరం రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేసి రాష్ట్ర రైతాంగానికి మండుటలో సైతం సాగునీరు అందించిన ఘనత గత ప్రభుత్వానిదని గత ప్రభుత్వం మీద బురద జల్లడం మానేసి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సాధించాలని హితవు ఇచ్చారు. కాళేశ్వరం పనికిరాని ప్రాజెక్టు అయితే నేడు కొండపోచమ్మ సాగర్ లోకి, మల్లన్న సాగర్ లోకి, రంగనాయక సాగర్ లోకి, మిడ్ మానేరు అన్నపూర్ణ ఎల్లంపల్లి లో కి వస్తున్న నీళ్లు ఎక్కడివో చెప్పాలని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ మంత్రులు కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ దగ్గరకు వస్తే కాళేశ్వరం గోదావరి జలాలు కనిపిస్తాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి తప్పులు దొరకక పోవడంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నరేంద్ర మోడీతో జత కలిసి సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి ఉపఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర వైస్ ఎంపీపీల ఫోరం ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మర్కు క్ మండల పార్టీ అధ్యక్షు కరుణాకర్ రెడ్డి, బెండె మధు, నవాజ్ మీరా, మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, రాగల సుగుణ దుర్గయ్య,లతా రమేష్ గౌడ్, జెడ్పిటిసిలు పంగ మల్లేశం, అర్జున్ గౌడ్, మెదక్ డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జేజేల వెంకటేశం గౌడ్, యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ బాలెడ్డి, వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు,పిఎసిఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కౌన్సిలర్లుడైరెక్టర్లు మండల బిసిసెల్ అధ్యక్షులుమ్యాకల కనకయ్య ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,పాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజ్, మాజీ సర్పంచ్ లు అచ్చం గారి భాస్కర్, అశోక్, గాయత్రి బాల్ నర్సయ్య, గజ నర్సింలు, అప్పల ప్రవీణ్,అంజుల శ్రీరామ్,బి ఆర్ ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్, సంతోష్, ప్రవీణ్ చారి,మహేష్,కర్ణాకర్, గోగు మల్లేశం, గోగు బాలయ్య, తదితర ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పల్లెలను దేశానికి

ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

రైతులకు అందుబాటులో నిరంతర విద్యుత్

త్వరితగతిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

ఈ సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం.

చుట్టుపక్కల ప్రాంతాలలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం.

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**అక్షరవిజేత. దేవరకొండ :** చందంపేట మండలంలోని పోగిళ్ళ గ్రామంలో 3.50 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుందని, రైతులకు ఎంతో మేలు కొరకంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. ఇది కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ చొరవను గ్రామస్తులు ప్రశంసించారు గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో రైతులు బాధపడుతున్నారని, ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం పోగిళ్ళ ,పాత కంబాల పల్లి,ఉస్మాన్ కుంట, బొల్లారం గ్రామలలో 3.67లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది చందంపేట మండలంలోని కంబాల పల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ - 108 సేవలు





108 అంబులెన్సు డ్రైవర్స్ (పైలట్స్) కు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు

108 సేవల ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మనజేర్

**అక్షరవిజేత,పాపన్నపేట :** జీవీకే ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మెదక్ ఉమ్మడి జిల్లాలో 108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26 మరియు సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 - 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకు సేవలాందిస్తున్నాయని తెలిపారు. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 170, అంబులెన్సు పైలట్స్ 170 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలు- రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి, అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించారు. ట్రైనర్ అరుణ్ కుమార్ సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాలో ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందన్నారు. అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు, క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి, అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధునాతన పద్ధతిలో శిక్షణ పొందాల్సి ఉందన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లాలో మేనేజర్ లు కే. రవి కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులే మాకు తగిన న్యాయం చేయాలిపాంబండ బాధితులు అధికారులకు విజ్ఞప్తి!!



**అక్షర విజేత, శివ్వంపేట :** మండలంలోని పాంబండ గ్రామంలోని సర్వేనెంబర్ 128లో తమకున్న స్వంత పట్టా భూముల సమస్యను పరిష్కరించి, అధికారులే తగిన న్యాయం చేయాలనీ పాంబండ బాధితులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ రెవిన్యూ శివారులోని 128 సర్వేనెంబర్ లో నాగనోళ్ల కుటుంబం పట్టా పాసుపుస్తకాలు, అన్నిరకాల రికార్డులు కలిగి ఉన్నామని అన్నారు. తమ భూములలో అక్రమంగా దళితులు, ఇతరులు కొంత భూమిని కబ్జా చేసి కట్టడాలు చేయాలనీ చూస్తున్నారని, విషయం అధికారులకు పిర్యాదు కూడ చేశామన్నారు.ఇక్కడ జరుగుతున్న గొడవలపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడమే కాకుండా, నర్సాపూర్ కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడ తీసుకున్నామని, ఎవరిపైన దాడి చేయలేదని వివరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికారులు విచారణ జరిపి, నాగోనోళ్ల కుటుంబానికి న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాగోనోళ్ల ఆంజనేయులు, దశరథ, నాగనోళ్ల మల్లేష్,చిన్న మల్లేష్, అంజయ్య, భాస్కర్, శ్రీనివాస్, వెంకటేష్, చిలుకమ్మ, భూమమ్మ, దుర్గమ్మ, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రీ స్కూల్ వినాయకుడి నిమజ్జనం



అందరినీ ఆకట్టుకున్న శివపార్వతులు వినాయకుడు

అయ్యప్ప స్వామి వేషాధారణలో ఉన్న చిన్నారులు

ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి, వైస్ ప్రిన్సిపాల్ లలిత చారి

అన్నప్రాసద వితరణ

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి శ్రీ గాయత్రీ హై స్కూల్ లో వినాయక ప్రతిమను నేలకొల్పి తొమ్మిది రోజులుగా ఎంతో నియమ నిష్ఠతతో పూజలు నిర్వహించిన స్కూల్ యాజమాన్యం. తొమ్మిదవ రోజు కావడంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వితరణ చేపట్టారు.అనంతరం రాజేంద్రనగర్ లోని పత్తి కుంటవద్దకు ఊరేగింపుగా వెళ్లి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేసారు.అంతకుముందు విద్యార్థులు శివపార్వతి వినాయకుడు అయ్యప్పస్వామి వేషాదరణలో చిన్న నాటికను ప్రదర్శించారు. అందరినీ ఆకట్టుకున్న శివపార్వతులు వినాయకుడు అయ్యప్ప స్వామి వేషాధారణలో ఉన్న చిన్నారులు. అక్కడే ఉండి నిమజ్జన కార్యక్రమాలను మొదటి రోజు నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తూ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూస్తున్న భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు ప్రిన్సిపల్ ప్రభాకర్ చారి,లలిత, విద్యార్థులకు గణ స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అలాగే ఉత్సవ సమితి సభ్యులు ఉన్నారు.

# ఆర్మీ జవాన్ హెూలంబే శివప్రసాద్ ను కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నించిన నిందితులను హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి



ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్.

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరామేరి మండలం కేళి కే గ్రామానికి చెందిన హెూలంబే శివ ప్రసాద్ ఆర్మీ జవాన్ సెలవుల్లో ఇంటికి వచ్చి గత నెల 26వ తేదీ నాడు ఉట్నూర్ కేంద్రంలో ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసి తిరిగి సాయంత్రం గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన తన చెల్లెలి ఇంటికి వెళ్లడం జరిగింది ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల మన్నూరు గ్రామంలో ఉన్న శివను గ్రామస్తుల సమక్షంలో విచక్షణారహితంగా కొట్టి బలవంతంగా ఎత్తుకొని కారులో ఎక్కించుకొని ఇచ్చోడ ప్రాంతంలోని నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి అతనిని నిర్బంధించి బట్టలు విప్పి బెల్టులతో కొడుతూ సెల్ ఫోన్ లో వీడియో తీస్తూ రాక్షస ఆనందం పొందుతూ ఆర్మీ జవాన్ శివప్రసాద్ను చంపే ప్రయత్నం చేసినారు బాధితుడి బావ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆర్మీ జవాన్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకొని శివను రక్షించారు బాధితుడిని చంపడానికి ప్రయత్నించిన కూడా నిందితులపై పోలీసులు కేవలం కిడ్నాప్ కేసు మాత్రమే నమోదు చేసి రిమాండ్ చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు నిందితులు ఆర్మీ జవాన్ శివప్రసాద్ను నిన్ను నీ కుటుంబ సభ్యులను చంపేస్తామంటూ హెచ్చరించారని నిందితుల ద్వారా తనకు తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు జిల్లా పోలీసులు స్పందించి ఆర్మీ జవాన్ ను కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నం చేసిన ఆరుగురు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మరియు ఆర్మీ జవాన్ శివప్రసాద్ కుటుంబానికి రక్షణ కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కేరమేరి మండల కో ఆప్షన్ మెంబర్ కుదుస్ అయూబ్ ఖాన్ భాస్కర్ తదితరులు ఉన్నారు

# గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి. ... కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్..,.. బుర్ర సుధారాణి పుల్లారెడ్డి.



**అక్షర విజేత మునగాల:-** నేడు. మునగాల మండల పరిధిలోని కోదండరామాపురం. గ్రామం లోని. ఎస్సీ కాలనీ లో అంబేద్కర్ యువ స్టార్స్ యూత్ ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి.అనంతరం బుర్ర సుధారాణి పుల్లారెడ్డి దంపతులు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ. గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారని అదేవిధంగా రేపు జరగబోయే నిమజ్జనా కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమగ్రతకు శాంతి చేహాలని ఇలాంటి పండుగలు మతసామరస్యానికి ప్రతికని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో సనాతన ధర్మాన్ని పాటించాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. పోలీస్ శాఖ వారు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని. ఇప్పటికే. వివిధ శాఖల అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారని. ఆ గణనాథుడు దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు .. ముందుగా విగ్రహ దాతలు సుధారాణి పుల్లారెడ్డి దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు పూల బోకే తో స్వాగతం పలికి. తదుపరి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ను. సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన. గుండెపంగు. బిక్షం.తిరపయ్య వేణు మహేష్ .ఉదయ్. చరణ్ . సాత్విక్.వినయ్ . వికాస్ . సుశాంత్.జగదీష్ .ప్రతాప్.సాయి వికాస్ శ్రీను. మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పేదోడి ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది

కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందుర్తి,ఓగులపూర్, గునుకులపల్లే గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపూల నరేందర్,ఎంద్ర అనిల్,కూన బాలయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్ , గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పరశురాములు,ఎండి కుతుబుద్దిన్, మండల ఉపాధ్యక్షులు అందే సురేష్, ఠాగూర్ నరేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పర్షరాములు ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య ,వంటకాల సంపత్ రెడ్డి,పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్,రాజయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# భద్రత నియమాలను ఉల్లంగిస్తూ ఫంక్షన్ హాల్ నిర్మాణం..!.

సెట్ బ్యాక్, పార్కింగ్ స్థలాలు ఉండాల్సినంత పరిమితిలో లేవు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలంలోని సత్తి తండ గ్రామపంచాయతీ పరిధి లోయపల్లిలో నిర్మాణానికి సంబంధించిన భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ..భారీ షెడ్ ను నిర్మించారు. నిబంధనలకు నీళ్లు వదిలేస్తూ అధికారులు ఇష్టరాజ్యంగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 500 మంది సామర్థ్యం గల ఈ భారీ షెడ్ కు ప్రాథమికంగా అగ్నిమాపక శాఖ నుండి అనుమతులు తెచ్చుకున్నా, ఆక్యుఫెన్సీ ఎన్ఓసి లేదని ఫైర్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. సెట్ బ్యాక్, పార్కింగ్ స్థలాలు ఉండాల్సినంత పరిమితిలో లేవని తెలిసినా అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వం.. ప్రజాధనాన్ని లూటీ చేయడమే అవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది

**అక్షర విజేత:రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండలంలోని నూనెముంతల గ్రామంలో వినాయకుని నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.నూనెముంతల రమేష్.నూనెంతల యాదగిరి.నూనెముంతల పరశురాములు.సతీష్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు షాక్ పెరిగిన బంగారం ధరలు తులం ఎంత ఉందంటే



భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. పండగలు, శుభకార్యలకు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారు. కానీ ఇప్పుడు పసిడి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పసిడి ధరలు చూసి షాకవుతున్నారు జనాలు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈరోజు ఫిబ్రవరి 6న ఉదయం 7 గంటల సమయంలో దేశీయ మార్కెట్లో పసిడి ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిన్న తులం బంగారం ధర రూ.82 వేలు దాటింది. మరీ ఈరోజు ఎంత ఉందో తెలుసుకుందాం. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు వచ్చాయి. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. ఇక హైదరాబాద్ లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 1040 మేర పెరిరిగి రూ.86,240 వద్దకు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.950 పెరగడంతో తులం రేట్ రూ.79,050కు చేరింది. ఇక విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్ స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## రతన్ టాటా రూ.15 వేల కోట్లు ఎవరికి వస్తాయి? వీలునామాలోని వ్యక్తుల పేర్లపై గందరగోళం ఎందుకు?

రతన్ టాటా ఈ రోజు మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలు, ఆయన నిర్మించిన సంస్థలు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కానీ ఆయన మరణానంతరం ఆయన ఆస్తి విలువ రూ.15,000 కోట్లు ఉండటంపై ఆందోళనలు పెరిగాయి. రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ టాటా వీలునామాలో చాలా మంది పేర్లు ఉన్నాయి. కానీ రతన్ టాటా రూ. 15,000 కోట్లు ఎవరికి లభిస్తాయనే దానిపై ఇప్పటికీ గందరగోళం ఉంది?

**వీలునామాలో ఈ వ్యక్తుల పేర్లు:**

రతన్ టాటా వీలునామాలో అతని ఫౌండేషన్, అతని సోదరుడు జిమ్మీ టాటా, అతని సవతి సోదరీమణులు షిరిన్, డీనా జీజీభోయ్, అతని ఇంటి సిబ్బంది ఉన్నారు. అతని వీలునామాలో అతనికి దగ్గరగా ఉన్నవారి కోసం ఆలోచనాత్మక ఏర్పాట్లు జరిగాయి. అందులో ఈ వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి.

### ఎవరికి డబ్బు వస్తుంది?

రతన్ టాటా ఈ ఫౌండేషన్ ను ఆయన వ్యక్తిగత డబ్బుతో నిర్వహిస్తోంది. దీని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ట్రస్టీలను ఎవరు ఎన్నుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎందుకంటే రతన్ టాటా తన వీలునామాలో దీనికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన సూచనలు ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితిలో టాటా గ్రూప్‌తో అనుబంధించబడిన వ్యక్తులు ట్రస్టీ కోసం నిష్పాక్షిక వ్యక్తి సహాయం తీసుకోవచ్చు. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ఈ కేసులో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమించవచ్చు. ఇది ట్రస్టీని ఎంచుకునే హక్కు ఎవరికి ఉందో నిర్ణయిస్తుంది. టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తులు, టాటా కుటుంబం లేదా టాటా ట్రస్ట్ సభ్యులు?

### రతన్ టాటా నికర విలువ:

రతన్ టాటా 2022 సంవత్సరంలో సామాజిక సేవ కోసం, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్ సంస్థలను స్థాపించారు. వీటిని తన డబ్బుతో నిర్వహిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థ టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లోని లో రతన్ టాటాకు 0.83% వాటా ఉంది. హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం, రతన్ టాటా వ్యక్తిగత నికర విలువ రూ.7,900 కోట్లు. కానీ ఆయన కంపెనీలలో వాటాల కారణంగా ఆయన నికర విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉందని వర్గాలు తెలిపాయి.

### కోట్లాది రూపాయలు ఏమవుతాయి?



రతన్ టాటా తన సంపాదనను సామాజిక సేవకు ఖర్చు చేసేవారు. అటువంటి పరిస్థితిలో అతని ఆస్తులలో ఎక్కువ భాగం ద్వారా నిర్వహించబడుతుందని, మిగిలినవి ట్రస్ట్ ద్వారా చూసుకుంటారని భావిస్తారు. అతని లగ్జరీ కార్లతో సహా అతని అన్ని వాహనాలను కూడా వేలం వేసి, వచ్చిన డబ్బును కి విరాళంగా ఇస్తారు. రతన్ టాటా తన డబ్బును సామాజిక సేవ కోసం ఉపయోగించాలని కోరుకున్నారు. రతన్ టాటా .ను స్థాపించారు. శాస్త్రి, బుర్జిస్ తారాపోర్‌వాలా హోల్డింగ్ ట్రస్టీలుగా నియమించారు. కానీ ఇప్పుడు ట్రస్టీ ఎవరు అవుతారనే దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. రతన్ టాటా తన వీలునామాలో డారియస్ ఖంబట్టా, మెహ్లి మిస్త్రీ, షిరిన్, దయానా జెజీభోయ్‌లను ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నుకున్నారు. ఖంబాటా ఒక సీనియర్ న్యాయవాది, రతన్ టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తి కూడా. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా వీలునామాలో ఆస్తి నిర్వహణ గురించి నిర్దిష్ట సూచనలు లేకపోతే, మరణించిన వ్యక్తి కోరికల ప్రకారం వ్యవహరించడం కార్యనిర్వాహకుల బాధ్యత అని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది.

# ఇల్లు కొన్నప్పుడు, అమ్మినప్పుడు ప్రభుత్వం రూ. లక్ష ఎందుకు వసూలు చేస్తుంది? ఇదే కారణం!







సగటు వ్యక్తి ఇల్లు కట్టుకోవడానికి తన జీవితాంతం పొదుపు చేస్తాడు. కానీ అతను ఇల్లు కొనాలనుకున్నప్పుడు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి. ప్రభుత్వం ప్రతిసారీ పన్నులు ఎందుకు వసూలు చేస్తుందో తెలుసుకోండి. ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

1 / 5

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు.



ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

2 / 5

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

3 / 5



ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

4 / 5

ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది.

# తక్కువ ధరలో బెస్ట్ బైక్ కావాలా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్ ఫైవ్ బ్రాండ్లు ఇవే



మన దేశంలో మోటారు సైకిళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తమ అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. తిండి, బట్ట, ఇల్లుతో పాటు బైక్ కూడా కనీస వసతుల సరసన చేరింది. మన దేశంలో చాలా మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలే ఉంటారు. వారికి వచ్చే ఆదాయాలు కూడా పరిమితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఖరీదైన బైక్ లను కొనుగోలు చేయడం వారికి సాధ్యం కాదు. అయితే మంచి పనితీరు, అధిక మైలేజ్, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటూ తక్కువ ధరలో లభించే మోటారు సైకిళ్లు మార్కెట్ లో చాలా ఉన్నాయి. కేవలం లక్ష రూపాయల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల ద్విచక్ర వాహనాల గురించి తెలుసుకుందాం. దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

1 / 5

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.





స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

2 / 5

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

3 / 5

పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో





హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000. పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000.

4 / 5

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.




### ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు

## ఏది బెస్ట్ పాత, కొత్త విధానాల్లో తేడాలివే

నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్ఆర్ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు. బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాత విధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.

## అమెరికా-చైనా కయ్యం మనకు లాభమే



అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం మన దేశానికి మేలు చేస్తుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ నెల 10 నుంచి చైనా దిగుమతులపై 35 శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ప్రకటించారు. దీంతో అమెరికా మార్కెట్లో చైనా వస్తువులు ప్రియం కానున్నాయి. ఈ లోటును భర్తీ చేసుకునేందుకు అమెరికా కంపెనీలు భారత్‌వైపు చూసే అవకాశం ఉందని భావిస్తున్నాయి. అయితే మన దేశానికి ఈ లాభం ఏ మేరకు ఉంటుందనే విషయం మన ఉత్పత్తి సామర్థ్యం, పోటీతత్వాలపై ఆధారపడి ఉంటాయని భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ చెప్పారు. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధంతో మన దేశం నుంచి ఆ దేశానికి ఎలక్ట్రిక్ మెషినరీ, వాటి విడి భాగాలు, ఆటోమొబైల్ విడి భాగాలు, మొబైల్, ఫార్మా, రసాయనాలు, బట్టలు, వస్త్రాల ఎగుమతి పుంజుకునే అవకాశం ఉందని సహాయ్ అంచనా వేశారు.

## జీఆర్‌టీ జువెలర్స్.. స్వర్ణ అవతారం





జీఆర్‌టీ జువెలర్స్ తన 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా వినియోగదారులు తమ పాత బంగారు ఆభరణాలను సరికొత్త ఆభరణాలుగా మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లో 'స్వర్ణ అవతారం', తమిళనాడులో 'తంగ అవతారం' పేరుతో దీన్ని అందుబాటులోకి తెచ్చింది. అంతేకాకుండా వినియోగదారులు తమ పాత బంగారాన్ని మార్పిడి చేసుకున్నప్పుడు గ్రాముకు అదనంగా రూ.75 అందించనున్నట్లు జీఆర్‌టీ జువెలర్స్ వెల్లడించింది. ఈ పరిమిత కాల ఆఫర్ కేవలం బంగారం ఎక్స్ఛేంజీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది. బంగారు నాణేలు లేదా కడ్డీల కొనుగోళ్లకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండదని జీఆర్‌టీ జువెలర్స్ తెలిపింది.

## దివీస్ లేబొరేటరీస్ లాభం రూ.589 కోట్లు




దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.2,401 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.589 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.358 కోట్లు)తో పోల్చితే లాభం 65 శాతం వృద్ధి చెందింది. కాగా ఈ ఏడాది జనవరి 1 నుంచి కాకినాడ ప్రాజెక్ట్‌లోని యూనిట్ 3 వాణిజ్యపరమైన కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపింది. ప్రాజెక్ట్‌లోని మిగిలిన యూనిట్లు వచ్చే ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నట్లు దివీస్ లేబొరేటరీస్ పేర్కొంది.

## పెరిగిన జీవీకే హెూటల్స్ లాభం



డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో తాజ్ జీవీకే హెూటల్స్ అండ్ రిసార్ట్స్ స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.33.89 కోట్ల నికర లాభం ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.24.21 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ రెవెన్యూ కూడా రూ.111.93 కోట్ల నుంచి రూ.128.66 కోట్లకు పెరిగింది. డిమాండ్ కొనసాగటంతో పాటు విస్తరణ కారణంగా ఆదాయం 15 శాతం పెరగటం ఎంతగానో కలిసి వచ్చిందని కంపెనీ పేర్కొంది. కాగా బెంగళూరులోని యెలహంకలో ఏర్పాటు చేస్తున్న హెూటల్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో అందుబాటులోకి రావచ్చని అంచనా వేస్తున్నట్లు జీవీకే హెూటల్స్ వెల్లడించింది.

## బుల్ రన్.. భారీ లాభాలతో
## ముగిసిన స్టాక్ మార్కెట్లు.. చాలా రోజుల తర్వాత



ఇండియన్ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1450 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 23,750 మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 1450 పాయింట్లు లాభపడి 78,658.59 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1397.07 పాయింట్ల లాభంతో 78,583.81 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 378.20 పాయింట్ల లాభంతో 23,739.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.07గా కొనసాగుతోంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.5 లక్షల కోట్లు పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ టారిఫ్ వార్ కు కాస్త బ్రేక్ ఇవ్వడంతో మార్కెట్లో ఫుల్ జోష్ వచ్చింది. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించడంతో ట్రేడ్ వార్ మొదలైందనే భయాలతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. ఆసియా మార్కెట్లతో పాటు ఇండియన్ మార్కెట్లు కూడా దారుణంగా పడిపోయాయి. అయితే తాజాగా ట్రేడ్ వార్ ను 30 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ వాణిజ్యంలో తాత్కాలిక ఉపశమనం కలిగినట్లైంది. దీంతో మార్కెట్లు లాభాల బాటపట్టాయి.

# స్వర్ణం.. సులభ రుణం!

**బ్యాంకుల బంగారం తనఖా రుణాల్లో 71.3 శాతం వృద్ధి**

**గత డిసెంబరు నాటికి రూ.1.72 లక్షల కోట్లకు చేరిక**



గత ఏడాది నుంచి బంగారం ధర వేగంగా పెరుగుతూ వస్తోంది. సామాన్యులు కొనగలరా..? అనే స్థాయికి చేరుకుంది. దాంతో కొత్తగా బంగారం కొనుగోలు చేసే వారు కాస్త తగ్గినప్పటికీ.. ఉన్న నగలను తాకట్టు పెట్టే రుణాలు పొందే ట్రెండ్ మాత్రం ఊపందుకుంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. గత ఏడాది డిసెంబరు నాటికి బ్యాంకుల బంగారం రుణాల పోర్ట్‌ఫోలియో వార్షిక ప్రాతిపదికన 71.3 శాతం వృద్ధితో రూ.1.72 లక్షల కోట్లకు చేరుకుంది. అంతక్రితం ఏడాదిలో ఇదే సమయానికి పసిడి రుణ పోర్ట్‌ఫోలియో వృద్ధి కేవలం 17 శాతమే. గడిచిన కొన్ని సంవత్సరాల్లో బంగారం విలువ బాగా పెరగడంతో పాటు బ్యాంకులు తనఖా రహిత వ్యక్తిగత రుణాల మంజూరులో ఆచితూచి వ్యవహరిస్తుండటం ఇందుకు ప్రధానం కారణాలుగా తెలుస్తోంది. వ్యక్తిగత రుణం లభించే అవకాశం లేని వారికి బంగారం తనఖా రుణాలు మెరుగైన ప్రత్యామ్నయంగా మారాయని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. వ్యక్తిగత రుణంతో పోలిస్తే, గోల్డ్ లోన్స్‌పై వడ్డీ కూడా తక్కువగా ఉండటం మరో కారణమని వారు పేర్కొన్నారు. గత ఏడాది మార్చి-డిసెంబరు మధ్యలో బంగారం తనఖా రుణాల్లో 68 శాతం వృద్ధి నమోదైందని.. అదే కాలంలో బంగారం ధరలు 21 శాతం పెరిగాయని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అజిత్ వెలోనీ అన్నారు. 2023 నవంబరులో ఆర్‌బీఐ తనఖా రహిత రుణాలపై రిస్క్ వెయి టేజీని 125 శాతానికి పెంచింది. దాంతో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)లు తాకట్టుపై ఇచ్చే బంగారం రుణాలపై దృష్టి సారించాయి. వ్యక్తిగత రుణాలను తగ్గించాయి. దాంతో గత ఏడాది డిసెంబరుతో ముగిసిన 9 నెలల్లో వ్యక్తిగత రుణాలు కేవలం 5-6 శాతం వృద్ధి చెందాయి. అంతక్రితం సంవత్సరంలో ఇదే కాలానికి పర్సనల్ లోన్స్‌లో 16.5 శాతం వృద్ధి నమోదైంది. గత డిసెంబరుతో ముగిసిన మూడు త్రైమాసికాల్లో తనఖా రహిత రుణాలకు చెందిన ఇతర విభాగాల్లోనూ కేవలం 9.7 శాతం వృద్ధి నమోదైంది. 2023లో ఇదే కాలానికి ఆ విభాగాల రుణ వృద్ధి 20.8 శాతంగా ఉంది. కాగా, రిటైల్ రుణాల పరిధిలోకి వచ్చే హౌసింగ్, వెహికిల్, క్రెడిట్ కార్డ్, పర్సనల్ లోన్స్ విభాగాలన్నింటి రుణ వృద్ధి కూడా 17.6 శాతం నుంచి 14.9 శాతానికి జారుకుంది.

# మన ఆర్ధిక పునాదులు మహా స్ట్రాంగ్

**మన ఆర్థిక పునాదులు మహా స్ట్రాంగ్**

**పాత పన్ను విధానం ఆగదు**

**జీఎసటీ శ్లాబులు, రేట్ల కుదింపుపైనా దృష్టి**

**కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్**



కొన్ని సమస్యలున్నా భారత ఆర్థిక పునాదులు ఇంకా పటిష్ఠంగానే ఉన్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై ఇండియా టుడే-బిజినెస్ టుడే పత్రికలు నిర్వహించిన ఒక సదస్సులో ఆమె ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. సంస్థాగతంగా చూసినా భారత ఆర్థిక వ్యవస్థ ఇంకా అభివృద్ధి బాటలోనే ఉందన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే తమ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో మధ్య తరగతిని మురిపించిందన్న అనుమానాలను సీతారామన్ తోసిపుచ్చారు. పన్ను చెల్లింపుదారులకు ప్రధాని మోదీ ఇచ్చిన హామీల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్‌కు సంబంధించి కొత్త పన్ను విధానంతో పాటు పాత పన్ను విధానమూ కొనసాగుతుందన్నారు.

**పెట్టుబడులు తగ్గలే**

కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు తగ్గించారన్న ఆరోపణలను ఆర్థిక మంత్రి తోసిపుచ్చారు. నిజానికి ఈ పెట్టుబడులు సవరించిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో నమోదైన రూ.10.18 లక్షల కోట్లతో పోలిస్తే రూ.1.03 లక్షల కోట్లు ఎక్కువన్నారు. ప్రస్తుత జీడీపీలో ఇది 4.3 శాతానికి సమానమన్నారు.


**జీఎసటీ రేట్లపైనా త్వరలో నిర్ణయం**

జీఎసటీ శ్లాబులు, రేట్ల హేతుబద్ధీకరణపైనా జీఎసటీ మండలి త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. మూడేళ్ల క్రితం ఇందుకోసం ఏర్పాటైన రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీ త్వరలోనే తన నివేదిక సమర్పిస్తుందన్నారు. జీఎసటీ శ్లాబులతో పాటు సామాన్య ప్రజలు ఉపయోగించే వస్తువులపై పన్ను రేట్లు తగ్గించాలన్నదే తమ ధ్యేయమన్నారు.

**ఆర్‌బీఐ కూడా కలిసి రావాలి**

ధరల సెగ లేకుండా ద్రవ్యలోటును కట్టడి చేసేందుకు మొన్నటి బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్‌బీఐ కూడా జీడీపీ వృద్ధి రేటుకు సహకరించాలని పరోక్షంగా వడ్డీ రేట్లు తగ్గించాలని కోరారు. శుక్రవారం ప్రకటించే ద్వైమాసిక ద్రవ్య, పరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) కీలక రెపో రేటుపైనా నిర్ణయం తీసుకోనుంది. ఈ నేపథ్యంలో పాండే చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ప్యూన్ నుంచి ఆఫీసర్ జీతాలు ఎలా పెరుగుతాయంటే.. నెలకు లక్షకుపైగా



భారత ప్రధాని నరేంద్ర మోదీ 2025 జనవరిలో 8వ వేతన సంఘం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ వేతన సంఘం ప్రకారం 8వ వేతన సంఘం జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది. ఈ క్రమంలో దేశంలోని అన్ని ప్రభుత్వ (కేంద్ర) విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలలో భారీ పెరుగుదల ఉండనుంది. ఈ క్రమంలో 8వ వేతన సంఘం ప్రకారం అన్ని ఉద్యోగుల జీతం 2.86 ఫిట్‌మెంట్ ఆధారంగా పెరగనుంది. ఈ మేరకు 8వ వేతన సంఘం అమలు తర్వాత, ప్యూన్ నుంచి సివిల్ సర్వీస్ ఆఫీసర్ వరకు ఉన్న ఉద్యోగుల జీతాలు ఎలా పెరుగుతాయో ఇక్కడ చూద్దాం.

1. స్థాయి 1

ఈ స్థాయిలో ప్యూన్లు, సహాయక సిబ్బంది వంటి ఉద్యోగులు ఉంటారు. ప్రస్తుతం ఈ ఉద్యోగుల ప్రస్తుత మూల జీతం రూ. 18,000. 2.86 ఫిట్‌మెంట్ ప్రకారం, వారి జీతం పెరిగి రూ. 51,480కి చేరుకుంటుంది. అంటే రూ. 33,480 పెరుగుదల ఉంటుంది.

2. స్థాయి 2

ఇక్కడ లోయర్ డివిజన్ క్లర్కులు ఉంటారు. వీరి ప్రస్తుత మూల జీతం రూ. 19,900. 8వ వేతన సంఘం అమలు తర్వాత, వీరి జీతం రూ. 37,014 పెరిగి, రూ. 56,914కి చేరుకుంటుంది.

3. స్థాయి 3

ఈ స్థాయిలో ఉద్యోగులు పోలీసు కానిస్టేబుళ్లు, నైపుణ్య సిబ్బంది ఉంటారు. వీరి ప్రస్తుత మూల వేతనం రూ. 21,700. 8వ వేతన సంఘం అమలుతో వీరి జీతం రూ. 40,362 పెరిగి రూ. 62,062 అవుతుంది.

4. స్థాయి 4

ఈ స్థాయిలో పోలీస్ స్టెనోగ్రాఫర్లు, జూనియర్ క్లర్కులు ఉంటారు. వారి ప్రస్తుత మూల జీతం రూ. 25,500. 8వ వేతన సంఘం అమలు తర్వాత, వారి జీతం రూ. 47,430 పెరిగి రూ. 72,930కి చేరుకుంటుంది.

5. స్థాయి 5

ఇందులో సీనియర్ క్లర్కులు, ఉన్నత స్థాయి సాంకేతిక అధికారులు ఉంటారు. వీరి ప్రస్తుత మూల జీతం రూ. 29,200. 8వ వేతన సంఘం అమలు తర్వాత, వారి జీతం రూ. 54,312 పెరిగి రూ. 83,512కి చేరుతుంది.

6. స్థాయి 6

ఈ స్థాయిలో ఉద్యోగులు ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు కలరు. వారి ప్రస్తుత మూల జీతం రూ. 35,400 కాగా, 8వ వేతన సంఘం అమలుతో వీరి జీతం రూ. 65,844 పెరిగి రూ. 1,01,244 అవుతుంది.

7. స్థాయి 7

ఈ స్థాయిలో సూపరింటెండెంట్, సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఉంటారు. వీరి ప్రస్తుత మూల జీతం రూ. 44,900 కాగా, 8వ వేతన సంఘం అమలు తర్వాత, వారి జీతం రూ. 83,514 పెరిగి రూ. 1,28,414కి చేరుకుంటుంది.

8. స్థాయి 8

ఈ స్థాయిలో సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు ఉంటారు. వీరి ప్రస్తుత మూల జీతం రూ. 47,600 కాగా, 8వ వేతన సంఘం అమలుతో వీరి జీతం రూ. 88,536 పెరిగి రూ. 1,36,136కి చేరుతుంది.

9. స్థాయి 9

ఈ స్థాయిలో డిప్యూటీ సూపరింటెండెంట్, అకౌంట్స్ ఆఫీసర్ ఉంటారు. వారి ప్రస్తుత మూల జీతం రూ. 53,100. 8వ వేతన సంఘం అమలు తర్వాత, జీతం రూ. 98,766 పెరిగి రూ. 1,51,866 అవుతుంది.

10. స్థాయి 10

ఈ స్థాయిలో సివిల్ సర్వీస్ అధికారులు, గ్రూప్ ఏ అధికారులు ఉంటారు. వారి ప్రస్తుత మూల జీతం రూ. 56,100. 8వ వేతన సంఘం అమలుతో వీరి జీతం రూ. 1,04,346 పెరిగి రూ. 1,60,446కి చేరుకుంటుంది.

# జియోలో రూ.198 రీఛార్జ్ ప్లాన్ గురించి మీకు తెలుసా? రోజూ 5జీ డేటా

సరసమైన డేటా, కాలింగ్ కోరుకునే వినియోగదారుల కోసం రిలయన్స్ జియో బడ్జెట్-ఫ్రెండ్లీ ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. మీరు ప్రతిరోజూ 2%+దీ% డేటాను అందించే సరసమైన ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఇది మీకు సరైన ఎంపిక కావచ్చు. జియో ఈ ఆఫర్‌లో మీరు రూ. 200 కంటే తక్కువ ధరకే అపరిమిత 5%+% డేటా, ప్రతిరోజూ 2%+దీ% డేటాను పొందుతారు. ఇది ఏ వినియోగదారునికైనా అత్యంత సరసమైన ప్లాన్. మీరు ఇప్పటికే జియో యూజర్ అయితే, ఈ ఆఫర్ మీకు ఖచ్చితంగా నచ్చుతుంది. ఎందుకంటే ఇది ఇప్పటివరకు లభించిన అత్యంత సరసమైన ప్లాన్.




ఇంటర్నెట్‌ను ఎక్కువగా ఉపయోగించే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాన్‌ను తీసుకువచ్చారు. ఈ ప్లాన్ రూ.198. దీనిలో మీరు ప్రతిరోజూ 2 డేటా డేటాను పొందుతారు. ఈ ప్లాన్‌లో ఇంకా ఏ ఇతర ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయో చూద్దాం.

**జియో రూ.198 ప్రీపెయిడ్ ప్లాన్:** తక్కువ సమయంలో ఎక్కువ డేటాను ఉపయోగించాల్సిన వినియోగదారులకు ఈ ప్లాన్ సరైనది. రూ.198 ప్లాన్ ఈ కింద ప్రయోజనాలను అందిస్తుంది. అపరిమిత కాలింగ్: అన్ని నెట్‌వర్క్‌లలో అంతరాయం లేని వాయిస్ కాల్‌లను ఆస్వాదించండి. రోజువారీ డేటా పరిమితి: రోజుకు 2%+దీ% డేటాను పొందండి. ఇది బ్రౌజింగ్, స్ట్రీమింగ్, మరిన్నింటికి చాలా బాగుంది. రోజువారీ ఇందులో ఇబ్బంది లేని కమ్యూనికేషన్ కోసం రోజుకు 100 ఉంటాయి. అదనపు ప్రయోజనాలు: వినోదం, స్టోరేజీ కోసం యాప్‌లకు యాక్సెస్. అపరిమిత 5%+% ప్రయోజనాలు: ఈ ప్లాన్‌లో అపరిమిత 5%+% డేటా ఉంటుంది. ఇది జియో 2%+దీ% రోజువారీ డేటా లేదా అంతకంటే ఎక్కువ ఉన్న ప్లాన్‌లపై మాత్రమే అందిస్తుంది.

**చెల్లుబాటు, ఖర్చు:**

రూ.198 రీఛార్జ్ ప్లాన్
చెల్లుబాటు: 14 రోజులు
మొత్తం డేటా: 28%+దీ
రూ.349 రీఛార్జ్ ప్లాన్:
చెల్లుబాటు: 28 రోజులు
మొత్తం డేటా: 56%+దీ
రూ.198 ప్లాన్ మాదిరిగానే ప్రయోజనాలను అందిస్తుంది. కానీ ఖర్చు ఎక్కువ.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com